


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 13-12-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 82 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# శాసనసభలో వాదులాటలు

## తెదేపాను సభలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారు

- ప్రజాస్వామ్యంలో ఇది చీకటిరోజు
- నన్ను అవమానించడానికేనా సభ నిర్వహిస్తున్నారా!?



అమరావతి: శాసనసభ నిర్వహించేది ప్రజా సమస్యల పరిష్కారానికా లేక తనను అవమానపరచడానికా అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు .. ట్విటర్ వేదికగా నిలదీశారు. పదే పదే తనను 40 ఏళ్ల అనుభవం అని ఎగతాళి చేయడంపై మండిపడ్డ ఆయన ... 40 నిమిషాలు అసెంబ్లీ గేటు బైటే నిలబెట్టడం వంటివన్నీ వైకాపా కావాలని చేస్తున్న కుట్రలని ఆగ్రహం వ్యక్తం చేశారు . ప్రజల కోసమే ఈ అవమానాలు, నిందలు భరిస్తున్నానన్న చంద్రబాబు .. పేదల అజెండా వదిలేసి ప్రతిపక్షం అణిచివేతే అజెండాగా పెట్టుకుంటే వైకాపా పతనమేనని హెచ్చరించారు . చిత్తశుద్ధి ఉంటే జీవో 240 రద్దుచేసి, అసెంబ్లీ ప్రసారాలకు ఆ ఛానళ్లపై అనిషేధం ఎత్తివేయాలని హితవుపలికారు . ప్రజాస్వామ్యంలో ఇవాళ చీకటిరోజని ఆక్షేపించారు . ప్రజాపక్షమైన ప్రతిపక్షం తెదేపాను తరువాయి 2లో..

## విద్యార్థుల్లో నైపుణ్యతకే ఇంగ్లీషు మీడియం

- రైట్ టు ఇంగ్లీష్ ఎడ్యుకేషన్ అని గర్వంగా చెప్తున్నాం
- సీఎం జగన్ మోహన్ రెడ్డి



అమరావతి: దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఇంగ్లీష్ విద్య వద్దంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను సీఎం జగన్ గురు వారం శాసనసభలో ప్రస్తావించారు. ఇంగ్లీష్ చదువులు పేదవారికి అందకుండా ఓ వర్గం యుద్ధం చేస్తోందన్న సీఎం జగన్.... ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్‌ను ఎత్తివేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

'నాడు-నేడు ద్వారా 45 వేల ప్రభుత్వ స్కూళ్లను అభివ ృద్ధి చేస్తాం. తొలి విడతలో రూ.3వేలకోట్లతో 15,715 స్కూళ్లను అభివ ృద్ధి చేస్తాం. దేశ, విదేశాలతో పోటీపడే తత్వం ఇంగ్లీష్ విద్యతోనే పెరుగుతుంది. ఇంగ్లీష్ మీడియం బోర్డు పరీక్షలు తరువాయి 2లో..

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది



అమరావతి: చంద్రబాబు మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా మండిపడ్డారు. మార్షల్స్ తమతో దురుసుగా ప్రవర్తించారని టీడీపీ నేతలు తరువాయి 2లో..

## పిల్లల భవిష్యత్‌కోసమే ఆంగ్ల మాధ్యమం



అమరావతి: చదువుకు పేదరికం అడ్డుకాకూడదన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమని మంత్రి పుష్ప శ్రీవాణి తెలిపారు. దీనికోసమే సీఎం జగన్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని తరువాయి 2లో..

## సీఎం జగన్ రాకకు స్వాగత ఏర్పాట్లు



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: ఆంధ్రా యూనివర్శిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏయూ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు జిల్లా అధికారిక వర్గాలు ఒక ప్రకటనలో తెలియజేశాయి. నేటి సాయంత్రం 4 గంటలకు సభా వేదికకు చేరుకుని ఒక గంటపాటు పూర్వవిద్యార్థులనుద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం తిరిగి అమరావతి బయలుదేరి వెళతారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా సీఎం జగన్ మధ్యాహ్నం గం. 2.50 ని.లకు విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో బయలుదేరి గం. 3.30 ని.లకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. గం. 3.40 ని.లకు విశాఖ ఎయిర్‌పోర్ట్ నుండి బయలుదేరి గం. 4.00లకు బీచ్ రోడ్డులో ఉన్న ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. గం. 5.00 వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతారు. అనంతరం అక్కడనుండి గం. 5.20కు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని గం. 6.10 ని.లకు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారని జిల్లా అధికారులు తెలియజేశారు.

### రచయిత, నటుడు, సాహితీవేత్త

## 'గొల్లపూడి మారుతీరావు' కన్నుమూత



*పముఖ నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి మారుతీరావు (80) కన్నుమూశారు. చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 'ఇంట్లో రామయ్య- వీధిలో కృష్ణయ్య' సినిమాతో నటుడిగా రంగ ప్రవేశం చేసిన ఆయన దాదాపు 290కి పైగా చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు ఆయన నాటకాలు, కథలు, నవలలు రాసేవారు. ఆయన తొలికథ 'ఆశాజీవి'. 'ఆత్మగౌరవం', 'కళ్లు' చిత్రా లకు రచయితగా నంది పురస్కారాలు అందుకున్నారు. 'మాస్టారి కాపురం' సినిమాకు ఉత్తమ సంభాషణల రచయితగా నంది పురస్కారం లభించింది.* వార్త 7వ పేజీలో..

## అన్నదాత కన్నీరు ఆగే వరకు పోరాడతా

### రైతులకు కడుపుమండుతోంది

### రైతు సౌభాగ్య దీక్షలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్



కాకినాడ: 'రైతు సౌభాగ్య దీక్ష'పేరుతో జేఎన్‌టీయూ ఎదురుగా జనసేనాని దీక్ష దిగారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన దీక్ష చేపట్టారు. వైసీపీ ప్రభుత్వంపై జనసేనాని పవన్‌కల్యాణ్ విరుచుకుపడ్డారు. 'రైతు సౌభాగ్య దీక్ష'ను పవన్ విరమించారు. ఆయనకు నిమ్మరసం ఇచ్చి రైతులు దీక్ష తరువాయి 2లో..




# హత్యాచారులకు హడలెత్తించే బిల్లు

### సీఎం జగన్‌కు ధన్యవాదాలు .. సీఎంకు రాఖీ కట్టిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు



అమరావతి: మహిళల భద్రత కోసం ఏపీ దిశ యాక్ట్ పేరిట చరిత్రాత్మక చట్టాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు ధన్యవాదాలు తెలిపారు. గురువారం సచివాలయంలోని సీఎం చాంబర్‌లో వైఎస్ జగన్‌ను డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి, హోంమంత్రి సుచరిత, మంత్రి తానేటి వనిత, ఏపీఐఐసీ చైర్మన్ రోజాతోపాటు మహిళా ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం జగన్‌కు రాఖీ కట్టి.. తరువాయి 2లో..

## 'మహిళలకు అర్థరాత్రి స్వతంత్రం జగనన్నతోనే సాధ్యమైంది'



విశాఖ సిటీ : మహిళలకు అండగా ఆంధ్రప్రదేశ్ దిశా యాక్ట్‌ను ప్రవేశ పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి 'మాఅన్న' వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మంటూ విశాఖ నగర వైకాపా మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి ఆధ్వర్యం లో జీవిఎంసి వద్ద గల గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఆనందో త్సాహాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జై జగన్ అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో నగర వైకాపా మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి మాట్లా డుతూ మహాత్ముడు ప్రసాదించిన భారత స్వాతంత్ర్యంలో అర్థరాత్రి ఒంటరి మహిళ తిరుగాడిననాడే నిజమైన స్వాతంత్ర్యమని, ఆ మహాత్ముని ఆశయాలకు తూట్లుపొడిచిన గత ప్రభుత్వాల విధానాల వల్లనే మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఎన్నో అరాచ కాలు, అత్యాచారాలు, హత్యలు వంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియంతృత్వాన్ని పారద్రోలేందుకు ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతీ మహిళకు పెద్దన్న వలే నేనున్నానంటూ మీ సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని భావించి మహిళల పట్ల చిత్తశుద్ధి, గౌరవ భావంతో ఏపీ దిశ ఏక్ట్‌ను ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఏమిచ్చి ఋణం తీర్చుకోగలమని ఆమె ఆనందభాష్పాలతో అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర మహిళా విభాగం సభ్యులు, పలు మహిళా అనుబంధ సంఘాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొని జై జగన్.. జైజై జగన్ అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు.

## ఎన్టీపీసీ సహకారముతో వాడ-చీపురుపల్లిలో మొక్కల పంపిణీ



పరవాడ : పరవాడ మండలం వాడ చీపుర పల్లి గ్రామంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులతో 1000 మొక్కలను గురు వారము గ్రామస్తులుకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిలుగా వాడ చీపురుపల్లి పంచాయితీ కార్యదర్శి మురళిధర్ పట్నా యక్, ఎన్టీపిసి సినియర్ మేనజర్ ప్రకాష్ రావు ,వైసిపి కన్వీనర్ బురదరాజు హజరై వీళ్ళు చేతులమీదుగా పంపిణీ చేశారు.అనంతరము బురదరాజు మాట్లడుతూ ఎన్టీపిసి సేవలును కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అది .కారులు రామారావు,వైఎస్సార్ సీపీ కన్వీనర్లు బూసరాజు, కూండ్రపు తాతాజీ, బండి ముత్యాలు, నవీన్, సచివాలయం సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో అందంగా బస్ షెల్టర్



శ్రమదానం తర్వాత బస్ షెల్టర్

గొలుగొండ : జూనియర్ రెడ్ క్రాస్, చీడిగుమ్మల పాఠశాల ఆధ్వర్యంలో ఆర్టీసి బస్ షెల్టర్‌ను వద్ద శ్రమదాన కార్యక్రమం నిర్వహించి రంగులు వేశారు. ఈ బస్ షెల్టర్ అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా వాడుటకు వీల్లేని విధంగా ఉండేది. దీని వలన ప్రయాణికులు నిలబడు టకు ముఖ్యంగా విద్యార్థినులకు సాయంత్రం సమయంలో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దీన్ని గ్రహించిన పాఠశాల జూనియర్ రెడ్ క్రాస్ బృందం నడుం బిగించి ప్రాథమిక పరిశుభ్రతను చేసిన తదుపరి స్థానిక పెద్దల సహ కారంతో సిమెంట్ పని, పెయిం టింగ్ పని పూర్తి చేసి వాడు కొనుటకు అను వుగా తయారు చేశారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ నాయ కుడు బుర్ల భాను మాట్లా డుతూ సామాజిక దృక్పదంతో భాగంగా ఇది పూర్తి చేశామని, దీని ప్రేరణగా తీసుకొని మిగతా గ్రామంలో బస్ షెల్టర్‌లను కూడా క్లీన్ ఛాలెంజ్ చేయాలని కోరారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు జివిఎస్.నాగేంద్ర, పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్ ఆవుగడ్డి నూకరత్నం, విద్యా ర్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## జనసేన సౌభాగ్య దీక్షకు తరలివెళ్లిన రైతులు



నాతవరం : తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో గురువారం జరిగే రైతు సౌభాగ్య దీక్షకు నర్సీపట్నం నియోజకవర్గం నుండి సుమారు 100 మంది రైతులను తీసుకువెళ్లినట్లు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు పడుతున్న కష్టాలు, ఇప్పటికీ చాలా మందికి రైతు భరోసా అందక పోవడం, సరైన సమ యంలో విత్తనాలు అందక పోవడం, వరికి గిట్టుబాటు ధర అందక పోవడం, దళారులు తమ వద్ద పండిన ధాన్యంను తక్కువ ధరకు కొనుగోలు చేయడం, గత్యంతరం లేక దళారు లను ఆశ్రయిం చడం, వరికి చీడ పీడల సమస్యలు, పంట రుణాలు బ్యాంక్ వాళ్లు మంజూరు చేయకపోవడం వాటికి తోడు కోతులు పంటలను సర్వ నాశనం చేయడం వంటి విషయాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతామని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఊడి చక్రవర్తి, మంగళా భాస్కర్, గుడివాడ కృష్ణ, బైన మురళీ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బండారు వారి వివాహం



పరవాడ : వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు బావమరిది బండారుశ్రీనువాస్, స్పందనల వివాహము బుదవారము ఉక్కునగరములో గల సిడబ్లూయుసి అంగరంగ వైభవంగా జరిగింది. దీంట్లోబాగంగా పెందుర్తిశాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ,అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్ నాద్ ,విఎమ్ అర్ డివ చైర్మన్ ద్రోణంరాజుశ్రీనువాస్ ,భగవాన్ జయరామ్, వైసిపి జిల్లాప్రదానకార్యదర్శి చుక్కరాము నాయుడు, మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, ఎఫ్‌సిఐ మెంబర్ పైల సన్యాశిరాజు, 55వవార్డు అద్యక్షులు బట్టు సన్యాశిరావు తథితర్లు వదువరులును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బండారు రామారావు, పైలపోతినాయుడు (పెద్దింటి), రొంగలి కారు నాయుడు(అంద్రభూమి),పైలటివి అప్పారావు, చల్లాకనకారావు, చుక్కరవి కుమార్ , పైలహరేష్ , పైలనరేష్ , బురదరాజు, గొర్లిగోపి, వెన్నలసన్యాశిరావు, వెన్నలఅప్పారావు (ఇంజి నర్), కడవలి రాజు, కోనరామారావు, జూనియర్ అప్పలనాయుడు, వెన్నలసింహద్రి, పైల పైడిం నాయుడు, మరియు జిల్లాలో గల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టి బలిజి, యాత, శ్రీశైన, ఈడిగ, గౌడ సంఘాల ఉత్తరాంధ్ర అధ్యక్షుడిగా రాములప్పుడు



భీమునిపట్నం: శెట్టి బలిజి, యాత, శ్రీశైన, ఈడిగ, గౌడ సంఘాల ఉత్తరాంధ్ర అధ్యక్షుడిగా భీమిలి మండలం చేపలుప్పాడు కు చెందిన భాడిదబోయిన రాములప్పుడు ఎన్నికయ్యాడు, అలాగే రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొనసాగు తున్నారు. గీత కార్మికులకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు సహకారంతో గీత కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తానని అన్నారు.

## ఆక్రమణ తొలగించాలంటూ ఆందోళన



దేవరాపల్లి : ఆక్రమణకు గురైన గోర్జు పోరంబోకు తొలగించాలని స్థానిక చిన్నం నాయుడు కాలనీ గోంపవానిపాలెం కు చెందిన కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలి అంటూ డిమాండ్ చేశారు. తక్షణమే గోర్జు పోరంబోకు అక్రమాలపై చర్యలు తీసుకుంటామంటూ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మట్టడించారు. అలాగే దేవరాపల్లి గ్రామానికి చెందిన ఈ కాలనీ వర్షపు నీరు దేవరాపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 205 ద్వారా బుచ్చి పాత్ర ని చెరువు పోతుందని ప్రస్తుతం అది మూసివేసి ఆక్రమించడం వలన ముంపు ప్రమాదం ఉందని కాలనీవాసులు తహశీల్దార్ జె. రమేష్ బాబు కు ఫిర్యాదు చేశారు. గోర్జు పోరంబోకు పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడంతో ఆ కాలనీ వాసులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో దీవి శంకర్‌వి, డ్ల బుజ్జి, కర్రీ బాలకృష్ణ, నందారపు శ్రీను, గాలి చంటి, ఎడ్ల వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన గురుకులం విద్యార్థి

దేవరాపల్లి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి క్రీడలలో తెనుగుపూడి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థి జ్ఞానేశ్వర్ రావు బంగారు పతకం సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ విక్టర్ పాల్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఇటీవలే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా సింగరాయకొండ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 19 సంవత్సరాల క్యారమ్స్ డ్రాప్ రోబాల్ క్రీడల బాలుర విభాగంలో క్యారమ్స్ క్రీడా పోటీలలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థి జ్ఞానేశ్వర్ రావు బంగారు పతకం సాధించగా డ్రాప్ రోబాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో కిరణ్, ఆనంద్, విద్యార్థులు కాంస్య పతకాలు సాధించినందుకు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్, వివేక్, పాఠశాల కళాశాల ఉపాధ్యాయుల బృందం వారిని అభినం దించారు.

## నవరత్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఏపిఎం, మేనేజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గొలుగొండ : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నవరత్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం గోవిందరావు పిలుపునిచ్చారు. గురువారం పప్పుశెట్టిపాలెం గ్రామ పంచాయతీలో ఏపిఎం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ డ్వాక్రా సభ్యులందరూ తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించాలని కోరారు. ఏపిఎం గోవిందరావు మాట్లాడుతూ వెలుగు ఆధ్వర్యంలో నడుస్తున్న కిరాణా మర్చంట్ స్టోర్‌లో సరుకులు కొనుగోలు చేసి రాయితీలను పొందాలన్నారు. జీడి తోట ఉత్పత్తిదారుల రైతులు జీడి తోటలకు సకాలంలో ఎరువులు తీసుకొని సంఘ అభివృద్ధికి తెలిపారు. గొర్రెల పెంపకందారులు సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లించాలని ఆయన్నారు. అనంతరం గర్భిణీలకు జామ మొక్కలు పంపిణీ చేశారు. జీడితోట రైతులకు తారబల్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏపిఎం, బ్యాంకు మేనేజర్‌కి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విఒ ప్రెసిడెంట్ పి.సింహాచలం, సిసి రమణమ్మ, అప్పలనాయుడు, తల్లిబాబు, నూకరాజు, గోవిందు, నాని, నాగేశ్వరరావు, విఒఎలు చిలకమ్మ, దేవి, జమీలు, సత్యనారాయణ, మాకిరెడ్డి రామకృష్ణ, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై నారాయణరావు

. గొలుగొండ : విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని గొలుగొండ ఎస్సై నారాయణరావు అన్నారు. గురువారం మండలంలో కొత్త మల్లంపేట హైస్కూల్‌లో విద్యార్థులకు మహిళా మిత్ర బృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయో గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు కెజియా, ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## హత్యాచారులకు హడలెత్తించే బిల్లు

ధన్యవాదాలు తెలిపారు.

మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా.. నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక ముసాయిదా బిల్లుకు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. మహిళలు, బాలికలపై క్రూరమైన నేరాలకు పాల్పడే వారికి ఇక జీవితం ఉండదనే రీతిలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టం 2019 (ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్)ను తీసుకురావాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.

ఈ చట్టంలో భాగంగా మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలకు పాల్పడాలంటే హడలెత్తేలా కొత్త చట్టం తీసుకొస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఏపీ దిశ చట్టాన్ని రూపొందించారు.

## అన్నదాత కన్నీరు ఆగే వరకు పోరాడతా

విరమింపజేశారు. రాష్ట్రంలో ఇంతమంది రైతులు, భవన నిర్మాణ కార్మికులు చనిపోయారని, వారికి నివాళులర్పించి అసెంబ్లీ ప్రారంభించాలన్న ఇంగిత జ్ఞానం వైసీపీ నేతలకు లేదా అని పవన్ ప్రశ్నించారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రైతులు కడుపుమండి నా దీక్షకు వచ్చారు. నా పక్కన నిలబడి ఫొటోలు తీసుకునేందుకు రాలేదు. జనసేన సహనం మా బలం... బలహీనత కాదు. దీక్షకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అన్నదాత కన్నీరు ఆగే వరకు పోరాడతా. తినే గింజలకు కులం లేనప్పుడు రైతుకెందుకు కులం. వైసీపీ నేతలకు రైతుల కడుపుకోత కనబడటం లేదు. రైతుకు పట్టం కట్టేందుకే జనసేన ఉంది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. జనసేన పార్టీ పదవుల కోసం పుట్టింది కాదు. ప్రజల సమస్యల కోసమే జనసేన పుట్టింది. రైతు మనుగడ కష్టంగా మారింది. కూల్చివేతలతోనే వైసీపీ పాలన మొదలు పెట్టింది. వచ్చిన పది రోజుల్లోనే కూల్చివేతలు మొదలు పెట్టారు. ఇప్పుడు రైతుల జీవితాలను కూల్చివేస్తున్నారు. నన్ను ఎవరూ ఎం చేయలేరని సీఎం జగన్‌కు అనిపించోచ్చు.. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు కాల గర్భంలో కలిసిపోయారు.. మీరెంత అని పవన్ నిలదీశారు.

ఇంగ్లిష్ బాగా రాకే ఇంటర్ ఫెయిలయ్యా

సహనం జనసేన బలమని, బలహీనత కాదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చెప్పారు. భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. రైతు కన్నీరు ఆగేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఓటమి వల్ల తన ఆత్మస్థైర్యం దెబ్బతినలేదన్నారు. ఇంగ్లిష్ బాగా రాకే ఇంటర్ ఫెయిలయ్యానని తెలిపారు. ఇంగ్లిష్ మీడియం పెడితే ఓకే.. కానీ తెలుగు గురించి కూడా ఆలోచించాలని పవన్‌కల్యాణ్ సూచించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతుల దగ్గర ధాన్యం కొని రశీదులు ఇవ్వలేదని, కొన్న ధాన్యానికి ఇంతవరకు డబ్బు చెల్లించలేదన్నారు. సీఎం జగన్ ఇంటి రిపేర్ కోసం రూ.9కోట్లు బిల్లు పెట్టారని, అసెంబ్లీలో రైతు సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. సభలో విలువైన సమయాన్ని దుర్వినియోగం చేయొద్దని సూచించారు. ధాన్యానికి బస్తాకు రూ.1300 కాదని, రూ.1500 ఇవ్వాలని కోరారు. రూ.1500 ఇస్తే చేసిన తప్పుకు క్షమాపణ చెప్పినట్లు అవుతుందన్నారు. మీకు కులం పట్టింపులేకపోతే... కౌలు రైతులను కులం ఎందుకు అడుగుతున్నారని పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

రాద్ధాంతం చేయడంపై ఆమె గురువారం అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటిసారి ఎమ్మెల్యే అయిన తనకు చంద్రబాబు హయాంలో కనీసం ప్రజా సమస్యలుపై మాట్లాడేందుకు మైక్ కూడా ఇవ్వలేదని, తాము నిరసన తెలుపుతుంటే ఆ వీడియోలు బయటకు చూపించలేదని మండిపడ్డారు. అసెంబ్లీ నుంచి తమను మార్షల్స్‌తో బయటకు గెంటేశారని వివరించారు. గత అసెంబ్లీ వీడియోలు బయటపెడితే తమ పట్ల ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో స్పష్టమవుతుందని తెలిపారు. మొదటిసారి ఎమ్మెల్యే అయిన తనను అసెంబ్లీ నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఏడాదిపాటు సస్పెండ్ చేశారని, మహిళా ఎమ్మెల్యేపై కక్ష సాధింపు చర్యలు ఏమిటని సుప్రీంకోర్టు చెప్పినా బుద్ధి తెచ్చుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్ మనీ సెక్స్ రాకెట్‌కు సంబంధించి రెండువందలకుపైగా సీడీలు బయటపడటం.. వడ్డీకి డబ్బులు ఇచ్చి.. మహిళలను వ్యభిచార కూపంలోకి నెట్టుతున్న వైనాన్ని విజయవాడ సీపీ బయటపెట్టారని, దీనిలో టీడీపీకి చెందిన వాళ్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల ప్రమేయం ఉండటంతో దీనిమీద తాను వాయిదా తీర్మానం ఇచ్చానని, కానీ అసెంబ్లీలో దీనిపై చర్చించకుండా.. కామ సీఎం అన్నానని తనను ఏడాదిపాటు సస్పెండ్ చేశారని వివరించారు. నిజానికి ఆనాడు ఈనాడు పత్రికలో కాల్‌మనీకి షార్ట్‌కట్‌గా కామ అని పెట్టారని, దానిని తాను అసెంబ్లీలో పేర్కొన్నానని, ఈ విషయాన్ని సుప్రీంకోర్టుకు కూడా సబ్మిట్ చేశానని వివరించారు. సుప్రీంకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నా తనను అసెంబ్లీలోకి అడుగుపెట్టనివ్వకుండా మార్షల్స్ అడుకున్నారని, తనకు అండగా అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ అసెంబ్లీ ఎదుట నిరసన తెలిపినా.. స్పీకర్ కాదు కదా కనీసం సెక్రటరీ కూడా రాకుండా అవమానించారని, తమ పట్ల ఘోరంగా ప్రవర్తించారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. పజలకు మంచి చేస్తుంటే ఎంతసేపు వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నారని, చంద్రబాబు అసలు ప్రతిపక్ష నాయకుడా పనికిమాలిన నాయకుడా అని ప్రశ్నించారు. మగధీర సినిమా డైలాగ్‌ల తరహాలో 150మంది రండీ ఒకేసారి సమాధానం చెప్తానని చంద్రబాబు బీరాలు పలుకుతున్నారని, వయస్సు మీద పడుతున్న కొద్దీ ఆయనకు చాదాస్తం ఎక్కువవుతోందని దుయ్యబట్టారు

## పిల్లల భవిష్యత్‌కోసమే ఆంగ్ల మాధ్యమం

స్పష్టం చేశారు. గురువారం పుష్పశ్రీవాణి శాసనసభలో మాట్లాడుతూ.. నూటికి నూరు శాతం ఇంగ్లిష్ విద్య అందించే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ సువర్ణాధ్యాయం సృష్టించబోతుందన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ కోసమే ప్రభుత్వం ఇంగ్లిష్ విద్యను తీసుకొచ్చిందని వివరించారు. సీఎం జగన్ ప్రైవేటు స్కూళ్లలో తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరి చేశారని గుర్తు చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ఏనాడైనా తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరి చేయాలనే ఆలోచన వచ్చిందా అని పుష్పశ్రీవాణి సూటిగా ప్రశ్నించారు.

దళితులను అవమానించారు..

ఎస్సార్సీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు సభలో మాట్లాడుతూ సీఎం జగన్ సిద్ధాంతాలపై నిలబడి పాలన చేస్తున్నారన్నారు. పిల్లలకు ప్రాథమిక దశ నుంచే ఇంగ్లిష్ విద్య అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షం ఇంగ్లిష్ విద్య వద్దని గగ్గోలు పెట్టి ఇప్పుడు యూటర్న్ తీసుకుందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మాత్రం ఇంకా వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు, టీడీపీ నేతలు దళితులను ఎన్నో రకాలుగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడిగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని హేళన చేశారని ఆయన మండిపడ్డారు.

### తెదేపాను సభలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారు

సభలోకి రానివ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు . నిజం చెప్పే మీడియా అన్నా, ప్రభుత్వ తప్పు లను నిగ్గదిసే తెదేపా అన్నా వైకాపాకీ భయమని ఆయన ధ్వజమెత్తారు . అందుకే మార్షల్స్ తో బలప్రయోగం చేయడంతో పాటు మంద బలంతో ప్రతిపక్షం గొంతు నొక్కేలా చేస్తున్నారని మండిపడ్డారు . శాసనసభ గౌరవం నిలబెట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు .

## విద్యార్థుల్లో నైపుణ్యతకే ఇంగ్లీషు మీడియం

రాసే స్థాయిలోకి విద్యార్థులు వెళతారు. విద్యార్థుల భవిష్యత్ కోసం బ్రిడ్జ్ కోర్సులు ఏర్పాటు చేశాం. రైట్ టు ఇంగ్లిష్ ఎడ్యుకేషన్ అని గర్వంగా చెప్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

చంద్రబాబు చిత్తశుద్ధి ఇదేనా?

'ఎవరికి ఎన్ని మీడియాలు ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు తెలుసు. ముసుగులు వేసుకున్నంత మాత్రాన సరిపోదు. చంద్రబాబు, ఓ వర్గం మీడియా కలిసి ప్రభుత్వంపై దాడికి ప్రయత్నించారు. తెలుగు సబ్జెక్ట్‌ను ఎత్తివేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేశారు. మాతృభాషను విస్మరిస్తే అనర్థాలు తప్పవంటూ బ్యానర్ ఐటమ్‌లు పెట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ విద్య రాకుండా ఉండాలని యుద్ధం చేశారు. అయితే ప్రజల్లో వ్యతిరేకత మొదలు కావడంతో చంద్రబాబు వెన్నులో వణుకు మొదలై యూటర్న్ తీసుకున్నారు. ఆంగ్ల మాధ్యమానికి తాము వ్యతిరేకం కాదంటూ ప్రకటనలు చేశారు.

రాష్ట్రంలో 44వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే 65 శాతం తెలుగు మీడియం స్కూళ్లే. ఇంగ్లీష్ ?మీడియం నేనే తెచ్చానంటున్న చంద్రబాబు చిత్తశుద్ధి ఇదేనా?. ఓ పద్ధతి ప్రకారం ప్రభుత్వ పాఠశాలలను చంద్రబాబు సర్కార్ నిర్వీర్యం చేసింది. ఆరువేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసింది. ఇక ప్రయివేట్ స్కూళ్లు 95 శాతం ఇంగ్లీష్ మీడియంలోనే ఉన్నాయి. అలాగే ప్రత్యేక హోదా విషయంలో కూడా చంద్రబాబు యూటర్న్ అందరికీ తెలుసు. ఇంగ్లీష్ మాధ్యమంపై కూడా చంద్రబాబు ద్వంద్వ వైఖరి అందరికీ తెలిసింది. చంద్రబాబు, టీడీపీ నేతల పిల్లలు ఏ మీడియంలో చదివారు?' అంటూ ముఖ్యమంత్రి జగన్ సూటిగా ప్రశ్నించారు.

# ఘనంగా దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం



చోడవరంః మండలంలోని గోవాడ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఆలయంలో దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుంచి హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గోపుర కళశాన్ని గ్రామ పెద్దలు, భక్తులు ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టించారు. అనంతరం దుర్గాదేవి అమ్మవారి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆభరణాలు, పూలతో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఎడ్లబండి పరుగు పందాలు నిర్వహించి, విజేతలకు గ్రామ పెద్దలు, దాతల చేతుల మీదుగా నగదు బహుమతులను అందచేశారు. రాత్రి పలు సాంసకృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణకుమార్, స్థానిక వై.సి.పి నాయకులు ఏడువాక సత్యారావు, అల్లం రామ అప్పారావు, మాజీ ఉప సర్పంచ్ ఏడువాక ఆనంద్, గ్రామ పెద్దలు ఏడువాక అర్జునరావు, బెహరా సత్యారావు, సురేష్ స్థానిక పవర్ యూత్ సభ్యులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, అంభేరుపురం,గోవాడ,గజపతినగరం భక్తులతో పాటు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మతల్లికి మార్గశిరమాస విశేష పూజలు



చోడవరంః పట్టణంలోని లక్ష్మమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మార్గశిరమాసం 3వ లక్ష్మివారం సందర్భంగా తెల్లవారు జాము నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణవాసులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి పసుపు, కుంకుమలు, పంచామృతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ కమిటీ కన్వీనర్ నున్నగోపాలరావు, కలగర్ల మోహన్,కొడమంచిలి గణేష్, పాల్గొన్నారు.

## మందుబాబులకు
# జైలు, జరిమానా

పరవాడ : మండలములో మద్యం సేవించి పట్టుబడిన 20మందికి అనకాపల్లి కోర్టు జైలు మరియు జరిమాన విదించందనీ పరవాడ ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. అయన తెలిపిన వివరాలు ప్రకారము మద్యంసేవించి పట్టుబడిన 20మందిలో ఇద్దరికిఏడురోజులు, ఎనిమిది మందికి మూడురోజులు జైలుశిక్ష, మిగతా పదిమందికి వేయ్యేసి రూపాయాలు చొప్పున జరిమాన విదించిందనీ సిఐ బంగారుపాప, ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# గొర్లవానిపాలెం రోడ్డు మలుపు ప్రమాదాలకు నిలయం



సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలో భాగమేనా గొర్లి వాని పాలెం గ్రామం జంక్షన్ నుంచి వంగలి అంతకాపల్లి తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డు మలుపు అత్యంత ప్రమాదకర మైనది. ఈ రోడ్డు మలుపు వద్ద ప్రయాణించే వారు అత్యంత జాగ్రత్తగా వ్యవహారిం చవలెను. ఈ రోడ్డు మలుపు వద్ద సెంట్రల్ విద్యుత్ లైట్లు గత రెండు సంవత్స రాల నుంచి వెలగ లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తు న్నారు విద్యుత్ లైట్లు వెలగ లేని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఇటీవల సుమారు పది మంది వరకూ స్వల్ప ప్రమాదాలకు గురయ్యారని అన్నారు. కావున మేజర్ పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి నిర్ణయం తీసుకొని విద్యుత్ లైట్లు వెలిగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు అలాగే రాత్రు లందు చీకటి వేళలోహెచ్చరిక బోర్డులు పెట్టాలని పంచాయతీ అధికారులను కోరారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

Total No of Tenders :3 Date: 12.12.2019

| S. No | Tender Notice No. | No of Works | Value of work | Download Starting Date | Download Ending Date | Last Date of Submi-ssion | Date of opening Tenders | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | T.N.NO.13/2019-20/EE(PL&C)/ GVMC, Dt:09.12.2019 (Item 1 to 5) | 05 Nos (Five) | Rs.28,83,885/- | 09.12.19 @ 9.00 PM | 24.12.19 @ 2.30 PM | 24.12.19 @ 3.00 PM | 24.12.19 @ 3.01 PM | 7729995916 |
| 2 | E-PROC.T.N.NO.33/2019-20/ EE-I(Works)/DB, Dt:10.12.2019 | 11 Nos | Rs.1,46,38,543.00 | 12.12.19 @11.00 AM | 28.12.19 @10.30 AM | 28.12.19 @11.00 AM | 28.12.19 @11.30 AM | 9010715555 |
| 3 | ELECTRICAL - SECTION E-PROC.SH.T.N.NO.18/ 2019-20/EE(Elec), Dt:11.12.2019 (2nd call) | 1 No | Rs.6.77 Lakhs | 12.12.19 @11.00 PM | 19.12.19 @ 2.00 PM | 19.12.19 @ 2.30 PM | 19.12.19 @ 3.00 PM | 9848882588 |

Note: For any other details required in respect of above Tender Notice please contact concerned Phone Number before applying for tender schedules and visit us : @ www.apeprocurement.gov.in

For Commissioner

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం



ఉత్తర రైల్వే

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండరు ప్రకటన

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ల మేనేజర్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం | టెండరు నెం. | సంక్షిప్త వివరణ | పరిమాణం | గడువు తేదీ |
|---|---|---|---|---|
| 01 | 07191223 | బ్రేక్ హడ్ & బ్రేక్ బ్లాక్ కొరకు సరిదిద్దుట చేయుట | 19699 నెం.లు | 06-01-20 |
| 02 | 16190191డి | ఎలిమెంట్ ఫిల్టర్ ఫైబర్ గ్లాస్ ఇసిసి | 1908 నెం.లు | 08-01-20 |
| 03 | 09192569 | టాప్ హౌసింగ్, డ్రాయింగ్ నెం: ఎఎఎల్-021101, | 13001 నెం.లు | 15-01-20 |
| 04 | 07193460 | సెకండరీ లెటరల్ డంపర్ ఎల్‌హెచ్‌బి కోచ్‌ల కొరకు | 932 నెం.లు | 15-01-20 |

గమనిక : 1. అమ్మకందారులు పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు

టెండరు ప్రకటన నెం. 19/2019-2020 తేది: 11.12.2019 3954/2019

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# ప్రణాళికాబద్ధంగా విశాఖ అభివృద్ధి

## ఆకర్షణీయంగా బీచ్ రోడ్‌లో నెరోలాక్ బెంచీలు .. విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్




సిరిపురం: విశాఖ బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నామని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. నేరోలాక్ సంస్థ బ్రీథింగ్ సిటి పేరుతో టి.యు. 142 వద్ద ఏర్పాటు చేసిన హైబ్రీడ్ బెంచీలను కమిషనర్ పి. కొటేశ్వర రావు తో కలిసి గురువారం ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం విశాఖకు రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యత పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగానే పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా విఎంఆర్డిఏ ద్వారా రూపకల్పన జరుగుతోందని అన్నారు. బీచ్ రోడ్ లో త్వరలో ఇంటెగ్రటెడ్ ప్రాజెక్టు కు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారనియన్నారు. నేరోలక్ సంస్థ ఏర్పాటు చేసిన బెంచీలు కర్షణీయంగా, సందర్శకులను ఆకట్టుకునేలా ఉన్నాయని, ఆ సంస్థ నిర్వహకులను అభినందించారు. ఇకపై ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో పలు ప్రాజెక్టులను చేపట్టడం జరుగుతుందన్నారు. నేరోలక్ సంస్థ 2022 కల్లా విశాఖ లో తమ కార్యకలాపాలను ప్రారంభించడం జరుగుతుందని , దీనివలన ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కమిషనర్ పి. కోటేశ్వర రావు మాట్లాడుతూ టి.యు. మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ, ఆర్టిస్టిక్, హై బ్రీడ్ సిటింగ్ సందర్శకులకు సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. విఎంఆర్డిఏ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టులకు ప్రైవేట్ భగస్వామ్యం తో పరస్పర సహకారంతో ముందుకెళ్తామని అన్నారు. బీచ్ ఫ్రంట్‌లో అనేక సుందరమైన ప్రాజెక్టులు ఉన్నాయని, భవిష్యత్తులో వీటిని మరింత సుందరంగా, అద్భుతంగా తీర్చనున్నామని అన్నారు.

నేరోలక్ సంస్థ ప్రతినిధి పీయూష్ బచ్చలస్ మాట్లాడుతూ నేరోలక్ సంత ఏర్పడి వంద సం.లు పూర్తయిన సందర్భంగా విశాఖ బీచ్ రోడ్ నందు సి.ఎస్.ఆర్ క్రింద 25 లక్షల విలువైన ఎకో ఫ్రెండ్లీ బెంచీలను ఉచితంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి వాసన లేని, లెడ్ , రసాయనాలు వాడని, ఫంగస్‌ను తట్టుకునే, యాంటీ బాక్టీరియాల్ పెయింట్స్‌తో తయారు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈఈ లు బలరామ రాజు, భవాని శంకర్, సోమశేఖర్ తదితరులు హాజరైనారు.

# స్వర్ణవస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి

విశాఖపట్టణం : విశాఖపట్టణం వన్ టౌన్ ప్రాంతంలో కురుపాం మార్కెట్ వద్ద గల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో మార్గశిరమాస మహోత్సవముల సందర్భంగా మూడవ లక్ష్మివారం (12-12-2019) సందర్భంగా ఆలయంలో అమ్మవారిని బంగారు చీర లో అలంకరించారు. ప్రాతఃకాలం లో మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి బంగారు చీర, 108 స్వర్ణపుష్పములతో మరియు సకల స్వర్ణాభరణములుతో అలంకరణ జేసి భక్తులకు దర్శనం కల్గించారు. ఈసందర్భంగా దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ మాట్లాడుతూ మార్గశిరమాసంలో ప్రతీ లక్ష్మివారం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ, సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థాన మహిళా సభ్యులు శ్రీ అష్టలక్ష్మి అష్ట కములు సామూహిక పారాయణం జేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ ఆస్థాన పురోహితులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ గా నేతృత్వంలో 250 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటి ఛైర్మెన్ శ్రీ పలుకూరి రామచంద్రరావు తెలిపారు. కుంకుమపూజలకు కావలసిన పూజాద్రవ్యములు దేవస్థానం వారు ఉచితంగా సమకూర్చారన్నారు. ఉదయం నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

కార్యక్రమంలో మహిళా విభాగంసభ్యులు శ్రీమతి కడిమిశెట్టి దంతేశ్వరి, కట్టమూరి ప్రసన్న, కుంచం సత్యవతి, నాళం విజయ, దంగేటి భ్రమరాంబ, కులుకూరి శోభ మరియు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో నర్సాపురం కె.జి.బి.వి విద్యార్థులకు పతకాల పంట



చోడవరంః ఈ ఏడాది సెప్టెంబరు నెలలో నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్ పరీక్షలలో మండలంలోని నర్సాపురం కస్తూర్భా గాంధీ విద్యాలయం విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కలనబరచి 117 పతకాలను సాధించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎస్.పద్మావతి తెలిపారు. విద్యాలయం నుంచి 172 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరుకాగా వారిలో గిఫ్ట్ ప్రైజ్ మనీ ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున 26 మంది ఎంపిక కాగా, 68 మంది జోనల్ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. అలాగే 15 మందికి సిల్వర్, 34 మందికి కాంస్య మెడల్స్ సాధించారన్నారు.గిఫ్ట్ ప్రైజ్ మనీ ఇంకా నిర్వాహకుల నుంచి రావలసి ఉందని ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులను తీర్చి దిద్దిన సోషల్ సి.ఆర్.టి, ఎ.ఈ.వి.కె.రత్న కుమారిని, ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు ధృవీకరణ పత్రాలు, మెడల్స్ అందించి అభినందించారు.

# భవిత కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సహిత విద్య సమన్వయకర్త



చోడవరంః పట్టణంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సమగ్ర శిక్షా సహిత విద్య సమన్వయకర్త సంతోష్ కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ బాలబాలికల విద్యా స్థితి గతులను, రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న గాజువాకలో రిసోర్సు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 43 మండలాలరిసోర్సు ఉపాధ్యాయులు రికార్డులతో హాజరుకావాలన్నారు.జ్యోతిర్మయిబాబా జయంతి సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు.

# 14న ఘంటసాల, సావిత్రి చిత్రగీతాలు

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎయు విసి ప్రసాదరెడ్డి



విశాఖ సిటీః అమర గాయకులు ఘంటసాల, మహానటి సావిత్రిల జయంతి సందర్భంగా ఈ నెల 14న వారిద్దరి కాంబినేషన్ లోని చిత్రగీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. గురువారం ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన చాంబర్‌లో కార్యక్రమాలు వివరాలతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లా డుతూ ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో జరగనున్న కార్యక్రమములు ప్రముఖ గాయని కందర్భ రాధకు స్వర కళాభినేత్రి బిరుదుతో ఘనంగా సత్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపి ఎం.వి.వి. సత్యనారాయణ, వి.ఎం.ఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, సెంచూరియన్ విశ్వవిద్యాలయ ఉప కులపతి డా॥ జి.ఎస్.ఎన్.రాజు, వైకాపా నాయకురాలు అక్కరమాని విజయనిర్మల తదితరులు హాజరవుతారని చెన్నా వివరించారు. కార్యక్రమంలో వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, శ్రీదేవి ట్రాక్ సింగింగ్ సంస్థ అధ్యక్షులు జెఎంఆర్ నెహ్రూ, ఎస్.పి.బాలు సంగీత సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు ఎం.రమణి పాల్గొన్నారు.

# ఉల్లి కొరతపై ప్రజల ఆగ్రహం



మధురవాడ : రాయితీ ఉల్లిపాయల కోసం మధురవాడ రైతు బజార్ లో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి వినియోగదారులు బారులు తీరారు. మధురవాడ పరిసర ప్రాంతాల్లో నివాసాలు పెరగడంతో ఉల్లిపాయల కోసం రైతు బజారు కు ప్రజలు పోటెత్తారు. గురువారం రైతు బజారు కు 30 బస్తాలు సుమారు పదమూడు వందల కిలోల ఉల్లిపాయలు వచ్చాయి, రాయితీపై ఉల్లిపాయలను లైన్ లో వచ్చిన వినియోగదారులకు కిలో చొప్పున విక్రయించారు, ఉల్లికి డిమాండ్ పెరగడంతో వినియోగదారులు ఉల్లిపాయల కోసం ఉదయం నుంచి లైన్లో వేచి ఉన్నారు ఉదయం 7 గంటల నుంచి ఉల్లి విక్రయాలు ప్రారంభించిగ 9 గంటలకు అయిపోవడంతో అప్పటివరకు క్యూలైన్లో వేచి ఉన్నా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు అవసరం మేరకు దిగుమతి ఎందుకు చేసుకోవడం లేదంటూ మండిపడ్డారు, మార్కెటింగ్ శాఖ స్పెషల్ ఆఫీసర్ పి సుజాత మాట్లాడుతూ అధికారుల దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకు వెళ్తామని ఒకటి రెండు రోజుల్లో డిమాండ్కు అనుగుణంగా దిగుమతిని పెంచుతామని తెలిపారు దీంతో ప్రజలు శాంతించి వెనుదిరిగారు.

# దక్షిణ మండల పోటీలకు గీతం బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక



సాగర్‌నగర్ : చెన్నె ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 16 నుంచి 20 వ తేదీ వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాలు పురషుల బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా కె.అనురాగ్ వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు. జట్టు సభ్యులు:

కె.అనురాగ్ (కెప్టెన్), ఎ.దేవ్ గుప్తా, రాహుల్ కుమార్, బి.సాయికుమార్, ఎల్. సతీష్ కుమార్, కె.అభిషేక్ బోర్ధాన్ జట్టు సభ్యులుగా వ్యవహరిస్తారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి తెలిపారు. జట్టు మేనేజర్‌గా ఆర్.మురళీధర్ రావు వ్యవహరిస్తారని వెల్లడించారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రకంపలన డోపింగ్

డోపింగ్ వ్యవహారం క్రీడా ప్రపంచంలో ప్రకంపనలు పుట్టిస్తున్నది. క్రీడాస్ఫూర్తికే మాయని మచ్చగా మారుతున్నది. ఈ నేపథ్యంలో డోపింగ్ వ్యవహారంలో అథ్లెట్లపై వేటు వేయడం సర్వసాధారణమవుతున్నది. అయితే, ఏకంగా ఓ దేశం అదీ ఒలింపిక్స్ క్రీడల్లో అనేక పతకాలతో వెలుగొందుతున్న రష్యాపై అంతర్జాతీయ డోపింగ్ ఏజెన్సీ (వాడా) నాలుగేండ్ల నిషేధం విధించడం క్రీడా ప్రపంచాన్ని కుదిపేసింది. ఆ దేశ యంత్రాంగమే అథ్లెట్లను నిషిద్ధ ఉత్ప్రేరకాలు తీసుకునేలా ప్రోత్సహించిందని వాడా చెప్పడం మరింత దిగ్భ్రాంతి కలిగించే అంశం. మాస్కోలోని ల్యాబొరేటరిలో అథ్లెట్ల డోపింగ్ వివరాలను తారుమారు చేసి.. ఉద్దేశపూర్వకంగా దుశ్చర్యను కప్పిపుచ్చు తూ తప్పుడు నివేదికలు అందించడంతో రష్యా పట్ల వాడా ఈ చర్యలకు పూనుకున్నది. దీంతో 2020 టోక్యో ఒలింపిక్స్, 2022 ఫిఫా ప్రపంచకప్ సహా ప్రధాన క్రీడా పోటీలకు ఆ దేశం దూరం కానుంది. ఒలింపిక్స్ పరిధిలోని క్రీడల ఆతిథ్యానికి దూరమైంది. రష్యా డోపింగ్ తతంగం ఈనాటిది కాదు. నిషేధాలు, ఆంక్షలూ ఆ దేశానికి కొత్త కాదు. డోపింగ్ వ్యవహారంలో రష్యా అథ్లెట్లు, డోపింగ్ నిరోధక యంత్రాంగం, ఒలింపిక్స్ కమిటీ గతంలోనే వేటుకు గురయ్యాయి. 2014లో రష్యా డోపింగ్‌పై ఓ జర్మనీ టీవీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. అథ్లెట్లు నిషిద్ధ ఉత్ప్రేరకాలు తీసుకునేలా వ్యవస్థీకృత డోపింగ్‌కు రష్యా యంత్రాంగమే ప్రోత్సహించిందనేది దాని సారాంశం.

2014 సోచి వింటర్ ఒలింపిక్స్‌లో అథ్లెట్లు డోపింగ్‌కు పాల్పడేలా రష్యా ప్రభుత్వమే సహకరించిందన్న కథనాలు కూడా ప్రచురితం కావడంతో రంగంలోకి దిగిన వాడా మెక్‌లారెన్ నేతృత్వంలో స్వతంత్ర కమిషన్‌ను వేసి విచార ణ జరిపింది. 2011 నుంచి 2015 మధ్య నిర్వహించిన డోపింగ్ పరీక్షల్లో వందలాది మంది అథ్లెట్లు విఫలమైనా రష్యా డోపింగ్ నిరోధక యంత్రాంగం ఆ వివరాలను గుట్టుగా ఉంచిందని, ఈ విషయంలో భారీ అవకతవకలు జరిగాయని ఆ కమిషన్ నివేదిక ఇవ్వడంతో వాడా చర్యలకు పూనుకున్నది. కొందరు అథ్లెట్లతో పాటు రష్యన్ డోపింగ్ నిరోధ ఏజెన్సీ (రుసాడా)నీ నిషేధించింది. అప్పటినుంచి విచారణ కొనసాగుతుండగా 2016 ఒలింపిక్స్ నిషేధం నుంచి కాస్తలో రష్యా తప్పించుకుంది. ఆ తర్వా త మరిన్ని విషయాలు వెలుగులోకి రావడంతో 2017లో అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ (ఐఓసీ) రష్యాను నిషేధించింది. 2018 వింటర్ ఒలింపిక్స్‌లో తటస్థంగా పాల్గొన్న 168 రష్యా అథ్లెట్లలో ఇద్దరు మాత్రమే డోపింగ్‌లో విఫలమవడంతో ఐఓసీ రష్యా ఒలింపిక్ కమిటీకి మళ్లీ గుర్తింపునిచ్చింది. మాస్కో ల్యాబొరేటరీ డోపిం గ్ పరీక్షల వివరాలను అందిస్తామని చెప్పడంతో రుసాడాపై ఉన్న నిషేధాన్ని వాడా గతేడాది సెప్టెంబర్‌లో ఎత్తేసింది. ఈ ఏడాది జనవరిలో వాడాకు రుసాడా వివరాలను అందజేసింది. అయి తే 2017 తాము చేసిన పరీక్షల్లో విఫలమైన అథ్లెట్ల వివరాలు అందులో లేవని, రుసాడా వివరాలను తారుమారు చేసి మోసగించేందుకు ప్రయత్నించిందని వాడా తేల్చింది. రుసాడాతో పాటు రష్యాపై నాలుగేండ్ల పూర్తి నిషేధం విధించాలని మరోసారి నిర్ణయించి చివరికి ఆమోదం తెలిపింది. ప్రపంచంలో ఇదే అతిపెద్ద క్రీడా కుంభకోణం అని వాడా ఎగ్జిక్యూటివ్ సభ్యుడొకరు వ్యాఖ్యానించారంటేనే దీని తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ఒలింపిక్స్‌లో అగ్రస్థానంలో నిలువాలన్న లక్ష్యం కావొచ్చు, అమెరికా ఆధిపత్యానికి గండికొట్టాలన్న ఉద్దేశ్యమూ కావొచ్చు, రష్యా చేసిన డోపింగ్ కుంభకోణం యావత్ క్రీడా ప్రపంచానికి తలవంపులు తెచ్చిన మాట మాత్రం వాస్తవం. ఎందరో క్రీడాభిమానుల హృదయాలను ఈ వ్యవహారం కలచివేసింది. ఎన్నో ఆకాంక్షలతో వెలుగొందాలనుకున్న అథ్లెట్ల కలలను రష్యా యంత్రాం గం స్వయంగా నాశనం చేసినట్టయింది. ఫలితంగా రష్యా జాతీయజెండా, గీతం నాలుగేండ్ల పాటు ఒలింపిక్స్ పరిధిలోని అన్ని క్రీడా పోటీలకు దూరమైంది. తాజా వ్యవహారం ఇంతకాలం రష్యా సాధించిన పతకాలపై సందేహాలను రేకెత్తేలా చేసింది. కొందరు భారత అథ్లెట్లు సైతం ఇటీవలి కాలంలో డోపింగ్ పరీక్షల్లో విఫలమయ్యారు. కొందరు నిషిద్ధ ఉత్ప్రేరకాలు అని తెలియకవాటిని వాడి జాతీయ డోపింగ్ నిరోధక ఏజెన్సీ(నాడా) వేటుకు గురయ్యారు. నాడా లాంటి సంస్థలు అథ్లెట్లపై వేటు వేసేందుకే కాకుండా వారికి అవగాహన కల్పించడంలోనూ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. కేంద్ర క్రీడాశాఖ మంత్రి కిరణ్ రిజిజు సైతం ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. నాడా పరిధిలోకి వచ్చేందుకు ఎన్నో ఏండ్లుగా నిరాకరిస్తూ వచ్చిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కూడా ఇటీవలే అందుకు అంగీకరించిన విషయం తెలిసిందే. తాజాగా బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్న నాడా ఇప్పటి నుంచైనా అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలె.

## ధోని స్పోర్ట్స్ షాప్ ప్రారంభం



మాధవధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 39వార్డు మాధవధారలో ధోని స్పోర్ట్స్ షాప్ ప్రారంభమయినది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హాజరై ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ షాప్ యాజమాన్యాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కేకే రాజు మాట్లాడుతూ క్రీడాకారులకు కావలసిన అన్ని రకముల పరికరాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడలలో రాణించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. 39వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, రెయ్యి వెంకటరమణ, నంభాళ్ల ఈశ్వరావు, విజయ్, అమర్, నంబాల రాజేష్, సుమతి, దమయంతి, జగదీష్, మాలతి, రత్న, రాధ, మణికంఠ, బగాది విజయ్ 39వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర విశాఖను నిర్మించాలి

**- యువత భాగస్వామ్యం పెరగాలి - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్రవిశ్వవిద్యాలయం : పరిశుభ్రమైన, పర్యావరణ హితమైన విశాఖను నిర్మించే దిశగా యువత పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సెయింట్ మేరీస్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించే అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఇటీవల కాలంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని రెండు గంటల సమయం బీచ్‌లో వ్యర్థాలను ఏరివేసే కార్యక్రమంలో భాగమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో 15 వేల మంది యువతను భాగం చేసారన్నాని గుర్తుచేశారు. భారత దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబాయి నిలుస్తోందని, ఏపీకి ఆర్థిక రాజధానిగా విశాఖ నిలుస్తుందన్నారు. దీనికి అనుగుణంగా విశాఖను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి యువత భాగస్వామ్యం, నిబద్ధతతో పనిచేయడం ఎంతో అవసరమన్నారు.

మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే దిశగా ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ మంచినీటి సీసాలు, ప్లాస్టిక్ టీ కప్పులు వినియోగం పూర్తిగా నియంత్రించాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సైతం ప్లాస్లిక్‌ను నియంత్రించే దిశగా పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్తులో వారంలో ఒక రోజు ప్లాస్టిక్ నియంత్రణకు, పరిశుభ్ర విశాఖను నిర్మించడానికి ఏయూ విద్యార్థుల తరపున కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, డిఇడి కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ రాజ్ కుమార్, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



***విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, చిన్నముసిడివాడ సమీపంలో ఉన్న శేషాద్రి నగర్ లో డి సురేష్ ( 32 ) అని ఆటో డ్రైవరు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య:... ఇతనికి భార్య:.... ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు ...***

## కనకాంబ అమ్మవారిని దర్శించుకున్న చొక్కాకుల కుటుంబ సభ్యులు




అక్కయ్యపాలెం: గ్రేటర్ విశాఖ 13వ వార్డు సీతమ్మపేటలో కొలువైయున్న మూడుగుడులు శ్రీ శ్రీ శ్రీ కనకాంబ అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రీతిపాత్రమైన గురువారం ప్రత్యేక పూజలకు వార్డు వైకాపా యువ నాయకుడు సారిపిల్లి సంతోష్ ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకున్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు అధ్యక్షుడు సారిపిల్లి గోవింద్, బోగవిల్లి గోవింద్, సానబోయిన సురేష్. బోర ఈశ్వరావు, సారిపిల్లి గంగరాజు, ముద్దాడ గోవింద్, వారధి శ్రీనివాస్, చొక్కాకుల రామకృష్ణ, పాపారావు, బాబురావు, బోర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ సభ్యులతో చొక్కాకుల వెంకటరావు కుటుంబ సభ్యులు

## ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా పూర్వ విద్యార్థుల సమావేశం**
**- జిల్లా కలెక్టర్ వినయ్ చంద్**



విశాఖపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి విశాఖ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అదికారులను ఆదేశించారు. గురువారం రాత్రి ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు. కన్వెన్షన్ సెంటర్ లో సీటింగ్ ఏర్పాట్లు, వేదిక ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పివిజిడి ప్రసాద రెడ్డి, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తైడా ఆంజనేయ స్వామి ఆలయంలో సామూహిక హోమం

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న గిరిజనులు**

అరకు వేలి : విశాఖ జిల్లా అనంతగిరి మండలం తైడా శ్రీరామచంద్ర ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా మార్గశిరమాసం మూడో గురువారం ఆలయ ఆవరణలో స్వామి పంచామృత అభిషేకం నవగ్రహ ఆంజనేయ స్వామి హోమం నిర్వహించారు . పెద్ద సంఖ్యలో గిరిజనులు.తై ఢా గ్రామస్థులు పూజలో పాల్గొన్నారు అనంతరం నారాయణ సేవ నిర్వహించారు ఆలయ నిర్వాహకులు రావులవలస రామచంద్ర రావు. .జయశ్రీ. గంట్ల ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు. ఆలయం వద్ద సాయంత్రం ప్రత్యేక దీపాలంకరణ నిర్వహించారు.

## అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

## డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయినది

యానాం బ్రిడ్జి స్ట్రీట్‌కు చెందిన ఎం. సూర్యప్రకాశరావు, S/o.వీరభద్రరావుకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ నెం. పివై 0420040000359 పడిపోయినది. ఈ నెల 2వ తేదీన ఇంటివద్ద నుండి ఆఫీసు పని నిమిత్తం మోటారు వాహనంపై వస్తుండగా త్యాగరాజు వీధిలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

ఎం. సూర్యప్రకాశరావు
S/o. వీరభద్రరావు
డోర్ నెం 7-12-132,
బ్రిడ్జి స్ట్రీట్
యానాం.
సెల్ నెం : 9640267557

## ధనుర్మాస తిరుప్పావై వ్రత మహోత్సవం

భీమునిపట్నం : స్థానిక శ్రీ దాస ఆంజనేయ స్వామి దేవాలయం లో ఈనెల 16న రాత్రి 11-47నిముషాల కు ధనుర్మాస మహోత్సవములు ప్రారంభించ బడుననీ అనుచాన అర్చకులు ఆసూరి మరుంగంటి వంశీమోహన చెన్న కృష్ణ మాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 18నుంచి వచ్చేనెల 11వరకూ విశేష పాశురములు నిర్వహించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా

వచ్చే నెల 14న ఉదయం 11-30కు శ్రీ గోదా రంగనాథ స్వామి తిరుకళ్యాణ మహోత్సవం జరుపబడుననీ తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోవాలనీ ఆయన కోరారు.

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**OS 63/2018**
**Between:**
**Smt. Rudraraju Alivelu Mangamma ...Plaintiffs**
**And**
**M/s ATR Ware Housing Pvt. Ltd and 2 others ...Defendants**

**COURT NOTICE**

**Defendants are:**
**1)**M/s ATR Ware Housing Pvt Limited represented by its Managing Director, do no.11-8-34, Daspalla Hills, Visakhapatnam.
**2)**Penumatsa Lakshmipathi Raju, S/o.Subba Raju aged about 46 years Rendent of Flat No 30, Rasi Hills view Manor AC Guards Hyderabad.
**3)**Smt Sagi Madhuchandra, W/o.Narayana Raju, aged about 46 years Resident of Flat No. 30, Rasi Hills view Manor, AC Guards Hyderabad.

That you're the defendants no.1to3 in the above-mentioned suit O.S.63/2018 which has been filed by the Plaintiff against you for declaration. The above suit stands posted on **dt.23/12/2019** for your appearance. The Honourable Court was pleased to issue notice by substitute service by way of paper publication Therefore, you are hereby directed to appear on dt **23-12-2019 at 10:30 AM** before the Honourable VII additional District Judge Court either in person or duly instructed counsel on your behalf failing which the matter will be decided in your obsence as Ex-parte.

(BY COURT ORDER)
**G.Vijaya Kumar**
**Advocate**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**I.A.267/2019 IN OS 63/2018**
**Between:**
**Smt. Rudraraju Alivelu Mangamma ...Petitioners/ Plaintiffs**
**And**
**M/s ATR Ware Housing Pvt. Ltd and 2 others ...Respondents/Defendants**

**COURT NOTICE**

**Respondents :**
**1)**M/s ATR Ware Housing Pvt Limited represented by its Managing Director, do no.11-8-34, Daspalla Hills, Visakhapatnam.
**2)**Penumatsa Lakshmipathi Raju,S/o.Subba Raju aged about 46 years Rendent of Flat No 30, Rasi Hills view Manor AC Guards Hyderabad.
**3)**Smt Sagi Madhuchandra, W/o.Narayana Raju, aged about 46 years Resident of Flat No. 30, Rasi Hills view Manor, AC Guards Hyderabad.

That you're the Resppondents/defendants no.1 to 3 in the above I.A.267/2018 in O.S.63/2018 which has been filed by the Petitioner/Plaintiff against you for Permanent Injunction. The above I.A stands posted on **dt.23/12/2019** for your appearance. The Honourable Court was pleased to issue notice by substitute service by way of paper publication. Therefore, you are hereby directed to appear on dt **23-12-2019 at 10:30 AM** before the Honourable VII additional District Judge Court either in person or duly instructed counsel on your behalf failing which the matter will be decided in your obsence as Ex-parte.

(BY COURT ORDER)
**G.Vijaya Kumar**
**Advocate**
**Visakhapatnam.**

## తాగిన మైకంలో రజక యువకుడు ఆత్మహత్య



దేవరాపల్లి : తాగిన మైకంలో రజక యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేవరాపల్లి లోనే ఎస్సీ కాలనీ లో నివసిస్తున్న ముసలపల్లి దుర్గాప్రసాద్(32) గురువారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకోవడంతో తన భార్య నాగమణి స్థానిక పోలీసులకు పిర్యాదు చేసింది. తాను చాకిరేవు నుంచి వచ్చేసరికి తలుపులు వేసి ఉండడంతో కిటికిలొచ్చి చూడడంతో నా భర్త చనిపోయి ఉన్నడని తెలిపింది. తాను ఒకేసారి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి తీసారని అంతలోనే దుర్గాప్రసాద్ మృతిచెండదని స్థానికులు తెలిపారు.
ఈ మేరకు ఎస్ఐ. పి, నరసింహమూర్తి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం చోడవరం ఆస్పత్రికి తరలించామన్నారు లారీ డ్రైవర్ గా పని చేస్తూ నిత్యం తాగుడికి బానిస గత కొన్ని రోజుల నుంచి మతిస్థిమితం కోల్పోయాడని ఆత్మహత్య చేసుకునే ముందు మృతుడు తాగి ఉన్నారని పోలీసులు గుర్తించారు.

## విద్యార్థినులకు శిక్షణ

భీమునిపట్నం : స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు స్వీయ రక్షణ శిక్షణ తరగతి గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కుంగుపు మాస్టర్ విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు ప్రస్తుత రోజుల్లో తమకు తాముగా ఎలా రక్షించుకోవాలో విషయాలు చెబుతూ కొన్ని శారీరక మెలకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి గ్లోరీ దయా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు తమకు తాముగా రక్షించుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. డాక్టర్ జి. నాగ లక్ష్మమ్మ, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు




అనంతగిరి : ఐక్య క్రిస్టిమస్ వేడుక మండలం లోని మొండి జమిగూడా చర్చిలో జాయ్ అండ్ పీస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏజెన్సీ గస్పెల్ బెండ్ అండ్ వేల్ఫేర్ పాస్టర్స్ నిర్వహించిన ఐక్య క్రిస్టమస్ వేడుక ఘనంగా జరిగింది. వాక్య ఉపదేసుకులు మోజెస్ పాల్గొని యేసు క్రీస్తు గొప్పతనం పై వివరించారు... అనంతరం పాస్టర్స్ ఘనంగా సన్మానించారు.. నిరుపేద గిరిజనులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ పీటర్, జాయ్ అండ్ పీస్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ కీర్తన, నీలయ్యా, ప్రతాప్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


మృతి చెందిన రాజశేఖర్

నాతవరం : ఆగి ఉన్న వ్యాన్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో వెన్నలపాలెం గ్రామానికి చెందిన చిటికెల రాజశేఖర్ అనే వ్యక్తి మృతి చెందాడు. నాతవరం ఎస్సై జె.రమేష్ అందించిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి నర్సీపట్నం వైపు నుంచి స్కూటీపై వస్తున్న రాజశేఖర్ తుని నర్సీపట్నం రోడ్డులో ఎం.బెన్నవరం గ్రామ సమీపంలో సమీపంలో ఆగి ఉన్న వ్యాన్‌ను బలంగా ఢీకొట్టాడు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయాడు. రాజశేఖర్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. రాజశేఖర్ ఇటీవల సచివాలయ విలేజ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్‌గా అర్హత సాధించి ఉద్యోగంలో చేరాడని, ఉద్యోగంలో చేరిన నెల రోజులకే మృత్యువాతపడటంతో వెన్నలపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

భీమునిపట్నం: లయన్స్ క్లబ్ ఆఫ్ భీమిలి గ్రేటర్, వజ్ర చంద్రమెడికల్ & జనరల్ ఆధ్వర్యంలో నేడు భీమిలి వాసవీ కళ్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు చెప్పారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో కేటరాక్ట్ కళ్ళుశుక్లాలకు ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ కు వాహనం ద్వారా విశాఖపట్నం పంపబడుననీ తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు జెరాక్స్ కాఫీని తప్పనిసరిగా తీసుకుని రావాలనీ చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేవిపురంలో ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు



సబ్బవరం : సబ్బవరం మండలంలోన దేవిపురం ప్రత్యేక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ రాజేశ్వరి పేటంలోని శ్రీ గురూజీ అన్నపూర్ణమ్మ సహిత శ్రీ అమృతానంద నాద సరస్వతి వారి దివ్య ఆశీస్సులతో ఈనెల 11, 12 తేదీలలో ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు జరిగాయి ఈ జయంతి వేడుకల్లో భాగంగా 11వ తేదీ బుధవారం 10 గంటల నుండి గణపతి పూజతో ప్రారంభించి కలశ పూజ, పుణ్యాహవచనం, పరిషత్ ,పంచగవ్య ప్రాశన, జలాది, క్షీరాది,దాన్యది ,పుష్పాది, సయ్యద్, ఆదివాసుమలు నిర్వహించారు మధ్యాహ్నం సర్వతోభద్ర, నవగ్రహ యోగిని, వాస్తు శాస్త్ర పాలక, దత్త ఇత్యాది మండ పారాధన, మంత్ర యుక్తంగా జరిగాయి. సాయంత్రం దత్తమాల మంత్రంతో దత్తాత్రేయ హోమం నిర్వహించారు అని గురు అమ్మ అన్నపూర్ణమ్మ గారు తెలియజేశారు 12వ తేదీ మార్గశిర మాసం పౌర్ణమి తిథి పురస్కరించుకొని గురువారం ఉదయం 9 గంటల నుండి పీఠం శిఖరాన్ని 108 కలిసి జలాలతో వేద పండితులు మంత్ర ఘోషతో అవభృద స్థాపన నిర్వహించి కలిశ ప్రతిష్టాపన జరిగింది గురు అమ్మ అన్నపూర్ణమ్మ అన్న ప్రసాదంగా ప్రసాదం వితరణ చేశారు. చుట్టుపక్క గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్యా ట్రస్టు నిర్వాహకులు కందర్ప ప్రభాకర్, రమాదేవి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి స్వర్ణ పతకం




భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాల మూడో సంవత్సరం బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి కె.శ్రీనివాసరావు కు జేఎన్టీయూ కాకినాడ విశ్వవిద్యా లయం పరిధిలో ఈ నెల రెండు మూడు తే ది లలో గుంటూరు జిల్లాలో కళాశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్వర్ణ పతకాన్ని సాధించి, జాతీయ స్థాయి పోటీకి ఎంపికయ్యాడని కళా శాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. వి గణేష్ తెలియ జేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ సెక్రెటరీ ఎం ప్రియాంక మేనేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్ డైరెక్టర్లు అభినం దించారు అలాగే స్వర్ణ పతకం సాధించిన విద్యార్థి శ్రీనివాసరావుకు జాతీయస్థాయి పోటీలకు కావలసిన అన్ని సౌకర్యాలు కలిపిస్తామని తెలిపారు.

## నాడు నేడు కార్యక్రమంలో గ్రామస్తులతో చర్చిస్తున్న ఎంఈఓ వెంకటరావు

అనంతగిరి : అనంతగిరి మండలంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కొండిబ పంచాయితీ కొండిబ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు స్థలం నిమిత్తం గ్రామస్థులతో చర్చిస్తున్న మండల అనంత గిరి మండల విద్య శాఖాదికారి ఎల్.బి. వెంకటరావు. ఈ కార్యక్రమంలో కొండిబ మాజీ సర్పంచ్. డి.సుబ్బారావు, విలేజ్ రెవిన్యూ అధికారి గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కెఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ


భక్తులకు బాదంపాలు పంపిణీ చేస్తున్న కందుల నాగరాజు తదితరులు

విశాఖపట్నం: శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్గశిర మాసోత్సవాలు పురస్కరించుకుని మూడవ లక్ష్మివారం పూజలు సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత బాదంపాలు పంపిణీ కార్యక్రమాన్ని కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డా.కందుల నాగరాజు ఆధ్వర్యంలో లక్ష్మివారం ఉదయం కొత్తరోడ్డు జంక్షనం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎస్ఆర్ ప్రసాద్ అమ్మవారి భక్తులకు ఉచిత బాదంపాలు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కెఎన్ఆర్ ట్రస్టు ద్వారా నిరంతరం వివిధ రకాల సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నళినీదేవి, కేదార్‌నాథ్, బద్రీనాథ్, రమాదేవి, సరస్వతి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతులపై దృష్టి సారించండి - కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : జివియంసి పరిధిలో ప్రజలకు పూర్తి మౌళికవసతులు కల్పించడంలో అధికారులు దృష్టి సారించాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు. గురువారం నగరంలో 1, 2 మరియు 3 జోన్‌లకు సంబంధించి దారపాలెం, బిఆర్‌టిఎస్ రోడ్లు, నగరంపాలెం, ఎసిఎ-విడిసిఎ వై.ఎస్.ఆర్ క్రికెట్ స్టేడియం పరిసరాలు, కాపులుప్పాడ డంపింగుయార్డు, రుషికొండ, గీతంకాలేజి, విశాలాక్షినగర్, దండు బజార్ తదితర ప్రాంతాలలో కల్పిస్తున్న మౌళికసదుపాయాలు, అభివృద్ధి పనులను పరిశీలిస్తూ పర్యటించారు.ఈ పర్యటనలో ఒకటవ జోన్ దారపాలెంలోగల 33 ఎకరాల భూమి వినియోగమార్పు (ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ కన్వెర్షన్)నకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి అక్కడ ఎన్ని ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి, ఎన్ని ప్లాట్లు భవనాలు నిర్మించబడి, అనుమతి పొందినవి, ఎన్ని ప్లాట్లు ఆక్రమించబడినవి తదితర పూర్తి వివరాలతో దస్త్రాల సమర్పించాలని, రుషికొండ దగ్గర ఎండాడ - గీతం రోడ్డు సమీపంలోగల సుమారు ఎకరం స్థలం భూమి వినియోగ మార్పు (ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ కన్వెర్షన్) స్థలాన్ని పరిశీలించి సంబంధించిన దస్త్రాలు సిద్ధం చేయాలని 5వ వార్డు నగరంపాలెం 80 అడుగుల మాస్టారు ప్లాన్‌లో భాగంగా రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు పరిశీలించి పూర్తి స్థాయి దస్త్రాలు సమర్పించాలని డిసిపి రాంబాబును కోరారు. జోన్-3 దండుబజార్ సమీపంలో మల్టీలెవల్ పార్కింగు నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిని పూర్తి చేయాలని ఎస్.ఇ కె.వి.ఎన్ రవి ని ఆదేశించారు. అనంతరం అక్కడే ఉన్న భూమి వినియోగ మార్పిడికి సంబంధించిన 169 చ.గ.ల స్థలాన్ని పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఎసిపి అమ్మాజీ రావును ఆదేశించారు. అనంతరం ఎసిఎ-విడిసిఎ వై.ఎస్ ఆర్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 18వ తేదిన జరగనున్న ఒక రోజు క్రికెట్ మ్యాచ్‌నకు సంబంధించి, స్టేడియం పరిసరాలలో ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పాడైన రోడ్లను, గుంతలను వెంటనే పూడ్చి, మరమ్మత్తు చేయాలని, సేడియం వెనుకగల ఎఎస్ఆర్ నగర్ లో 1700 మీటర్ల గల ఆర్‌సిసి పక్కా కాలువను నిర్మించుటకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి త్వరితగతిని పూర్తి చేయాలని ఎస్.ఇ శివప్రసాదరాజును కోరారు. అనంతరం కాపులుప్పాడ డంపింగ్ యార్డు లో రోజు చెత్త తరలింపు వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్లను కొత్తగా 7 మీటర్ల వెడల్పుతో 1200 మీటర్ల పొడవు సిసి రోడ్లను నిర్మించుటకు ప్రతిపాదనలు పరిశీలించారు. ప్రధమ హాస్పిటల్ సమీపంలో మేజర్ డ్రెయిన్ 200 మీటర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పరిశీలించి వీటిపై నివేదిక సమర్పించాలని ఎస్.ఇ శ్యాంసన్‌రాజును కోరారు. అనంతరం సాయిప్రియ రిసార్ట్ నుండి రుషికొండ మార్గంలో పారిశుధ్యపనులు మరింత మెరుగు పరచాలని ఎఎంఒహెచ్ డా.జయరాంను ఆదేశించారు. అనంతరం గీతం యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ వద్ద వార్డు సెక్రటరీలు నవశకం పోర్టల్ లో రైస్, పెన్షన్, విద్యాదివెన కార్డుల డేటాను పొందుపరచటడం పరిశీలించారు. డేటా ఎంట్రీ పనుల ఆలస్యం పై కమిషనర్ విచారణ కోరగా జరుగుతున్న సాంకేతిక సమస్యలను ఒకటవ జోనల్ కమిషనర్ రాము, జోనల్ స్పెషల్ ఆఫీసర్ కమిషనర్‌కు వివరించారు. వెంటనే సాంకేతిక సమస్యలను గుర్తించిన కమిషనర్ నవశకం పోర్టల్ సాంకేతిక నిపుణులతో ఫోన్‌లో సంభాషించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో సి.ఎం.ఓ.హెచ్ డా.ఎ.హేమంత్, కమిషనర్-3 వెంకటేశ్వర్లు, ఎసిపి మహా పాత్రో, ఎ.ఇ లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

నాతవరం ఎస్సై రమేష్



నాతవరం : విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని నాతవరం ఎస్సై జె.రమేష్ అన్నారు. గురువారం డి.యర్ర వరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను తెలుసు కొని వాటిని పాటించా లన్నారు. అత్యవసర వేళల్లో 100, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని, సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకొని సహాయం చేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


## అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజి నీరింగ్ కళాశాలలో గురువారం రక్తదాన శిబిరం రోటరీ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం వారు నిర్వహించారు. డొనేట్ బ్లడ్ సేవ్ లైఫ్ అనే నినాదంతో విద్యార్థులు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ ఎన్ వి గణేష్ ఫాన్సీ ప్రిన్సిపల్ బి రాజు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ షరీఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాఘవరావు లు పాల్గొన్నారు.

# రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ వైయస్సార్ పార్టీ గెలవాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్**



అరకు లోయ నియోజకవర్గం,పెదబయలు, మండలంలోని కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్దమవ్వాలని వైయస్సార్ పార్టీ నాయకులకు పిలుపు నిస్తున్న చెట్టి వినయ్

అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, పెదబయలు మండపెదబయలు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శ చెట్టి వినయ్ పెదబయలు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. నాయకులు మరియు కార్యకర్తలతో రాష్ట్ర యువజన విభాగం. కార్యదర్శి. మాట్లడూతు ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. అనునిత్యం పోరాట పటిమతో, దృఢ సంకల్పంతో పార్టీకి కృషి చేస్తూ గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లివైయస్ జగన్మోహన్ రెడ్డిలి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి లినవరత్నలలి పథకాలు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు క ృషి చేసి ప్రతి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను. గెలిపించుకొని ప్రతి గిరిజన గ్రామం అభివ ృద్ధి చెందేందుకు దోహద పడగలదని వైఎస్ఆర్సిపి నాయకులకు మరియు కార్యకర్తలకు రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షులు ఆనంద్ మాజీ జడ్పిటిసి సభ్యులు. కొంటా సూర్య నారాయణ, బొంజు బాబు, బీముడు, మాజీ సర్పంచులు. సన్యాసి, సింహా చలం, యువ జన విభాగం నాయకులు,పుర్ణయ్యా, పద్మక రావు, రాధా కృష్ణ, దాసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



లెమన్ అండ్ స్పూన్ పోటీలను ప్రారంభిస్తున్న వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం : ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా 31, 33 వార్డుల మహిళలకు స్థానిక వైసీపీ నేత కె.గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆటల పోటీలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లా డుతూ ఈ ఆటల పోటీలు 18 వరకు నిర్వహిస్తామన్నారు. పోటీలలో విజేతలకు 21న తాటిచెట్ల పాలెం 31, 33 వార్డుల కూడలిలో జరిగేవ వైఎస్ జగన్ జన్మదిన వేడుకలలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. అదేవిధంగా ఆరోజు వివిధ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గురువారం మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ పోటీలు జరిగాయి. ఆదివారం స్లో వాకింగ్, సూదిలో దారం పోటీలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పురుషోత్తం, జీరు శ్రీనివాసరెడ్డి, స్థానిక మహిళా నేతలు ఎ మంజుల, మట్ట రాణి, రమ, రవణమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అవగాహనతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట




విశాఖపట్నం: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు చట్టాలు, శిక్షలు అవగాహనతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయొచ్చని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సిజిఎం ఎస్.దివాకర్ అన్నారు. రెడ్‌రోప్ సంస్థ మానవ అక్రమ రవాణాను అరికడదాం సురక్షిత సమాజం స్థాపిద్దాం పేరుతో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నుండి గత కొన్ని రోజుల క్రితం ప్రారంభించిన అవగాహన సైకిల్ ర్యాలీ గురువారం విశాఖలో ఆర్‌కె.బీచ్‌కు చేరుకుంది.

ఈ సంఘీభావ యాత్రకు విశాఖ జిల్లాకు చెందిన బాలల హక్కులు సంక్షేమ సంఘాలైన ఐసిపియస్ స్వాంత న సేవా సమితి, ఛైల్డ్ రైట్స ప్రొటెక్షన్ ఫోరం, ఛైల్డ్‌లైన్ 1098, బాలవికాస్ ఫౌండేషన్, సిఫా, లైన్స్ క్లబ్ విశాఖ నార్త్ సంస్థలతో పాటు మరిన్ని బాలల సంస్థలు, ఆహ్వానం పలికారు. అనంతరం ఆర్‌కె.బీచ్ నుండి వైయంసిఎ వరకు బీచ్‌వాక్ నిర్వహించారు. ఈ వాక్‌ను డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిజిఎం ఎస్.దివాకర్, సెంచూరియన్ యూనివర్శిటీ ఉపకులపతి జి.యస్.రాజులు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్వాంతన సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ డా.అన్నేగ్రేస్, ప్రజ్ఞానకుమార్, ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం, డా.శశిప్రభ, నరవ ప్రకాశరావు, డేవిడ్ రాజు, ఇతర సంస్థల ప్రతినిధులు, డా.బి.రమేష్‌బాబు, డా.బొడ్డేపల్లి సురేష్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి 100 కోట్లతో ప్రణాళిక



విశాఖపట్నం : విశాఖ వ్యాలీ స్కూల్ ప్రాంగణంలో జరిగిన CMR కప్ జిల్లా మొబైల్ ఇంటర్ స్కూల్స్ బాలల మరియు బాలికల బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ -2019 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం మాట్లాడుతూ మొదటగా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న TSR ప్రసాద్‌బృందానికి నాయొక్క ప్రత్యేక అభినందనలు. అలాగే విశాఖపట్నం విభిన్న రంగాల్లో అభివృద్ధి చెందుతున్నా క్రీడాభివృద్ధికి మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక దృష్టి సారించి రాబోవు రోజుల్లో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఆతిధ్యమిచ్చే విధముగా కార్యాచరణ ఇప్పటికే రూపొందించారు. ఇది మనకొక శుభవార్త. ప్రస్తుత ఈ ఆధునిక యుగములో పాఠశాలల్లో నిర్బంధ విద్య కొనసాగుతున్న వేళ విశాఖ వాలీ స్కూల్లో చదువుకొనే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులు ఎందుకంటే విశాలమైన క్రీడామైదానం ఉన్నందుకు. పూర్వకాలంలో లాగా పాఠశాలల్లో ఆడుకునేందుకు ఆటస్థలాలు లేవు, వాటివల్ల విద్యార్థుల్లో మానసికోల్లాసం, శారీరకధారుఢ్యము పెరగడానికి అవకాశం ఉండట్లేదు. ప్రస్తుతం మననగరంలో విశాఖవాలీ, ఆంథోనీ, st. పీటర్స్, తోటగరువు ప్రభుత్వో న్నతపాఠశాల, చంద్రంపాలెం ప్రభుత్వోన్నత పాఠశాల లాంటి పాఠశాలలలో క్రీడామైదానాలు ఉన్నాయ్ తప్ప మిగతా పాఠశాలలలో ఇక్కడ లేవు. చంద్రంపాలెం ప్రభుత్వోన్నతపాఠశాల అయితే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహించబడుతోంది. అక్కడ అడ్మిషన్ దొరకడమే కష్టమవుతోంది. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతూన్న విశాఖ మహా నగరంలో కీలకమైన భూమిక పోషిస్తోంది. రూ 100 కోట్లతో బృహత్ ప్రణాళికా రహదారులు, కైలాసగిరి పునర్నిర్మాణ పనులను రూ 50 కోట్లతో, కైలాసగిరిమీద నక్షత్రశాలను, రూ 88 కోట్లతో కాపులుప్పాడలో నేచురల్ హిస్టరీ పార్క్, ముల్టీలెవెల్ కార్ పార్కింగ్ వ్యవస్థను - (విశాఖకే ఇది ఒక మణిహారం), బీచ్ రోడ్డులో విక్టరీ యట్ సీ, కుర్సురా సబ్ మెరైన్ మ్యూజియం, TU-142, సీ హ్యారియేర్ లను కలుపుతూ రూ 40 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మ్యూజియం కాంప్లెక్స్, రూ 9 కోట్లతో విశాఖవాలీ స్కూల్ రహదారి విస్తరణ పనులకు అతిత్వరలో మన ముఖ్యమంత్రి శంఖుస్థాపన కార్యక్రమం చేపడుతున్నాము. ఈ పనులను మొట్టమొదటిగా స్వచ్ఛమైన మనసు కలిగిన మీ సమక్షములోనే తెలియపరుస్తున్నాను. ఈ విశాఖ పట్నం నగరాభివృద్ధిలో మా కుటుంబం ఎప్పుడు ముందుంటుంది.

మా తండ్రి స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణకి ప్రప్రథమ అధ్యక్షులు కాగా మన ముఖ్యమంత్రి మమ్మల్ని విఎంఆర్ డిఎ ప్రథమ అధ్యక్షులుగా నియమించి గురుతరభాద్యతను అప్పగించారు.

# డిసెంబరు నెలాఖరకు అందుబాటులోకి గ్రామ సచివాలయాలు

**- ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తాం - జైకా, జివియంసి నిధులతో రైవాడ అభివృద్ధి - జిల్లా కలెక్టర్ కె.వినయ్ చంద్**



రైవాడ జలాయాన్ని పరిశీలించిన కలెక్టర్ వినయ్ చంద్

దేవరాపల్లి : డిసెంబరు నెలాఖరు నాటికి గ్రామ సచివాలయాలు అందుబాటులోకి వస్తున్నాయని వాటి ద్వారా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వినయ్ చంద్ అన్నారు. మండలంలోని రైవాడ జలాశయం గురువారం మధ్యాహ్నం ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గ్రామ సచివాలయం వాలంటరీ ల ద్వారా ఎవరైనా పథకాల్లో గానీ నవశకం 4 కార్డులు 7 ప్రోగ్రాం లో ఎవరు నమోదు కాకపోయినా వెంటనే నమోదు చేసుకోవాలన్నారు నవశకం పై సమగ్ర సర్వే డేటా కార్యక్రమం ప్రారంభమైంది అన్నారు. జిల్లాలో 738 గ్రామ సచివాలయాలు 601 వార్డు సచివాలయ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. కుల మత వర్గాలకు భేదాలకు తావులేకుండా ప్రభుత్వం తరపున అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 60 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుంద న్నారు. వాటిలో భాగంగా గ్రామాల్లో డ్రైనేజీలు నిర్మాణం తర్వాత సిసి రోడ్లు పనులు చేపడతామన్నారు. అందులో భాగంగానే గ్రామ సచివాలయం తో నిమిత్తం లేకుండా ప్రతి గ్రామ పంచాయతీకి పంచాయతీ భవనం నిర్మిస్తామన్నారు. నాడు-నేడు కార్య క్రమంలో భాగంగా జిల్లాలో 1234 పాఠశాలల అభివ ృద్ధికి మూడు వందల ఇరవై కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. తొలి విడతలో ఏజెన్సీలు 400 పాఠశాలలో గ్రామాలలో 775 మున్సిపాల్టీల్లో 100పాఠశాలలకు తొమ్మిది రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు దీనికి సంబంధించి ఇప్పటికే నాలుగు విభాగాల ఇంజనీర్ అధికారులకు అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే జనవరి నాటికి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్బన్ లో ఇప్పటికే మూడు లక్షల మందికి ఇళ్ల స్థలాలకు ఇచ్చేందుకు సన్నాహాలు గుర్తించామన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఇస్తున్నామన్నారు. ప్రతి గ్రామపంచాయతీ ఒక యూనిట్గా 925 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. జైకా జివిఎంసి నిధులతో అభివ ృద్ధి పనులు జైక జీవీఎంసీ నిధులతో రైవాడ జలాశయం అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జలాశయాన్ని పరిశీలించిన ఆయన జలాశయం స్థితిగతులపై జలాశయం ఎస్ ఈ కే సూర్య కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జలాశయం నీటి మట్టం పెరగడం పై కలెక్టర్ వర్షాలకు ముందు వరకు నీరు అందించాలని స్థానిక ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు కోరికమేరకు క్లిష్ట పరిస్థితుల్లో అయినా నీరు విడుదల చేయాలన్నారు. విశాలమైన రైవాడ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు 15వేలకు పైగా ఆయకట్టు భూములకు విశాఖకు దాహార్తిని తీరుస్తోంది అన్నారు. జీవీఎంసీ నుంచి 80 లక్షలు తో త్వరితగతిన అవసరమైన పనుల చేపట్టి ప్రాజెక్టు కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ను వైకాపా నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు మర్యాద పూర్వకంగా కలిసి మండల సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీవో జె. సీతారామారావు, తహశీల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, రైవాడ జలాశయం డి ఈఈ బి. మాధవి, ఏ ఈ సత్యం నాయుడు, గణపతి, జెఈలు కార్తీక్, అరుణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 'కులాల మధ్య చిచ్చు పవన్ పెడుతున్నారు'

అమరావతిః జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీ లాబీల్లో మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాయలసీమలో చిచ్చు పెట్టి తన ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పవన్ సమక్షంలో నాపై కామెంట్లు చేసిన వ్యక్తి.. టీడీపీ నేతల అనుచరుడని పోలీసులు చెబుతున్నారని పేర్కొన్నారు.

# రచయిత, నటుడు, సాహితీవేత్త 'గొల్లపూడి మారుతీరావు' కన్నుమూత







ప్రముఖ నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి మారుతీరావు (80) కన్నుమూశారు. చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 'ఇంట్లో రామయ్య- వీధిలో కృష్ణయ్య' సినిమాతో నటుడిగా రంగ ప్రవేశం చేసిన ఆయన దాదాపు 290కి పైగా చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు ఆయన నాటకాలు, కథలు, నవలలు రాసేవారు. మారుతీరావు రాసిన తొలికథ 'ఆశాజీవి'. 'ఆత్మగౌరవం', 'కళ్లు' చిత్రాలకు రచయితగా నంది పురస్కారాలు అందుకున్నారు. 'మాస్టారి కాపురం' సినిమాకు ఉత్తమ సంభాషణల రచయితగా నంది పురస్కారం లభించింది. గొల్లపూడి మారుతీరావు 1939 ఏప్రిల్ 14న విజయనగరంలోని ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు అన్నపూర్ణ, సుబ్బారావులకి ఐదో అబ్బాయిగా మారుతీరావు జన్మించారు. మారుతీరావు వివాహం 1961 నవంబరు 11న శివకామసుందరితో హనుమకొండలో జరిగింది. ఈ దంపతులకి ముగ్గురు మగసంతానం. ఆయన కుమారుడు శ్రీనివాస్ దర్శకుడిగా వెండి తెరకు పరిచయం అయ్యారు. అయితే షూటింగ్ సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించారు. తన కుమారుని జ్ఞాపకార్థం ఉత్తమ దర్శకులకు జాతీయ అవార్డును ప్రతీయేట అందచేస్తున్నారు మారుతీరావు. ప్రేక్షకులకు నటుడిగానే సుపరిచితమైన గొల్లపూడి మారుతీరావు ఒక సుప్రసిద్ధ రచయిత. సంపాదకుడిగా ప్రయాణం మొదలుపెట్టిన ఆయన మాటల రచయితగా సినీ రంగంపైనా, వ్యాఖ్యాతగా బుల్లి తెరపైనా తనదైన ముద్రవేశారు. వక్తగా, కాలమిస్టుగా కూడా ఆయన ఎంతో పేరు సంపాదించారు. విశాఖపట్నంలోని సీబీఎం ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్. కళాశాలతో పాటు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మారుతీరావు విద్యాభ్యాసం సాగింది. బీఎస్సీ (ఆనర్స్) పూర్తి చేసిన ఆయన 1959లో 'ఆంధ్రప్రభ' ఉప సంచాలకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత కార్యక్రమ నిర్వాహకునిగా పదోన్నతి పొందారు. 1981లో ఆకాశవాణి కడప కేంద్రం డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆయన రెండు దశాబ్దాలు పనిచేశారు. చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' చిత్రంతో తెరంగేట్రం చేశారు. ఆ చిత్రానికి మాటల రచయితగా కూడా పనిచేశారు. ఈటీవీ ప్రతిధ్వని కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన గొల్లపూడి మారుతీరావు పలువురు ప్రముఖుల్ని ఇంటర్వ్యూ చేశారు. 'మనసున మనసై', 'ప్రజావేదిక', 'వేదిక', 'సినీ సౌరభాలు' తదితర కార్యక్రమాలకు ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 'ఇంటింటి రామాయణం', 'గణపతి', 'ఎవరి గోల వారిదే', 'ప్రేమలు పెళ్ళిళ్ళు', 'భార్యారూపవతీ శత్రు', 'ఏది నిజం?' తదితర ధారావాహికల్లో నటుడిగా మెప్పించారు. రచయితగా, నటుడిగా, సంపాదకుడిగా, వ్యాఖ్యాతగా, విలేఖరిగా వీరు ఏ బాధ్యతను నిర్వర్తించినా తెలుగు సాహిత్యాభివ ృద్ధికి క ృషిచేశారు. ఈయన రచనలను భారతదేశంలోని కొన్ని విశ్వవిద్యాలయాలలో పాఠ్యాంశాలుగా వాడుతున్నారు. మారుతీరావు 2017లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే కళారత్న పురస్కారం అందుకున్నారు. వీరు మొత్తం ఆరు నంది అవార్డులు అందుకున్నారు. 1996లో ఉత్తమ టెలివిజన్ నటునిగా నంది అవార్డ్ అందుకున్నారు. వీరు తన ఆత్మకథను 'అమ్మకడుపుచల్లగా' పేరుతో వెలువరించారు. వీరు వివిధ పత్రికలలో 'జీవన కాలమ్' శీర్షికన రచనలు చేశారు.

**డాక్టర్ గొల్లపూడి మృతికి గీతం సంతాపం**

ప్రముఖ నటుడు, వ్యాఖ్యాత, రచయిత డాక్టర్ గొల్లపూడి మారుతీరావు ఆకస్మిక మృతి పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. విలక్షణమైన నటనతో పాటు సమాజంలోని మానవ సంబంధాల విలువను తెలియ జెప్పే విధంగా గొల్లపూడి మారుతీరావు తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. పాత్రికేయునిగా సహితం వివిధ దిన పత్రికలలో నిజాన్ని నిర్భయంగా తెలియజెప్పటంలో గొల్లపూడి మారుతీరావు ఎందరికో దగ్గరివాడయ్యారని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. గొల్లపూడి మారుతీరావును 2017 లో జరిగిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 8వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ (డిలిట్)తో గౌరవించడం ద్వారా గీతం కుటుంభంలోకి ఆహ్వానించామని పేర్కొన్నారు. డాక్టర్ గొల్లపూడి మారుతీరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభుతిని తెలియజేశారు.

## ఆదివారం గొల్లపూడి అంత్యక్రియలు

చెన్నై : ప్రముఖ నటుడు గొల్లపూడి మారుతీరావు అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం చెన్నైలో జరుగుతాయని ఆయన రెండో కుమారుడు రామకృష్ణ తెలిపారు.

కాగా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని లైఫ్‌లైన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. అయితే కుటుంబ సభ్యులు, బంధువులు విదేశాల నుంచి వచ్చే వరకూ గొల్లపూడి భౌతికకాయాన్ని ఆస్పత్రిలోనే ఉంచనున్నారు. శనివారం మధ్యాహ్నం ఆస్పత్రి నుంచి భౌతికకాయాన్ని గొల్లపూడి నివాసానికి తరలించి ఆదివారం మధ్యాహ్నం వరకూ అభిమానుల సందర్శనార్థం ఉంచుతారు. మారుతీరావుకు ముగ్గురు మగ సంతానం సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాస్. అయితే గొల్లపూడి చిన్నకుమారుడు శ్రీనివాస్ 1992లో ప్రేమ పుస్తకం అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తూ షూటింగ్ సమయంలో ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. కుమారుడి జ్ఞాపకంగా గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు నెలకొల్పి, ఉత్తమ నూతన సినిమా దర్శకునికి రూ. 1.5 లక్షలు నగదు బహుమతి అందిస్తున్నారు. కాగా గొల్లపూడి మారుతీరావు రచయితగా, నటుడుగా, సంపాదకుడుగా, వ్యాఖ్యాతగా, విలేఖరిగా తెలుగు సాహిత్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. తెలుగు సినిమా రంగంలో మాటల రచయితగాను నటుడిగానూ సుపరిచితుడు. సినిమాల్లోకి రాకముందు నాటకాలు, కథలు, నవలలు రాశారు. రేడియో ప్రయోక్తగానూ, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరుగా, ఆంధ్రప్రభ (దినపత్రిక) ఉప సంపాదకుడిగా పనిచేశారు. ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య చిత్రంతో గొల్లపూడి చిత్రరంగ ప్రవేశం చేశారు.

## సిటీ కేబుల్ వారి ఆద్వర్యంలో స్నాక్స్ పంపిణీ

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో చదువుచున్న విద్యార్థిని,విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ లో సిటీ కేబుల్ అధినేత అనసూరి.సత్యనారాయణ ఆద్వర్యంలో వారి సిబ్బంది చలపతి,రాజు తదితరులు గురువారం సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయులు డంకాడ.గిరి, ఎన్.యస్.యస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ గంటసాల. వెంకట్ తదితరులు స్నాక్స్ అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## మాది గురుశిష్యుల సంబంధం

### గొల్లపూడి మృతిపై మెగాస్టార్ చిరంజీవి స్పందన



హైదరాబాద్ : ప్రముఖ నటుడు గొల్లపూడి మారుతీరావు మృతిపట్ల మెగాస్టార్ చిరంజీవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. గొల్లపూడి మారుతిరావుతో తనకున్నది గురుశిష్య సంబంధమని ఆయన అన్నారు. 'ఆ మధ్య తన కుమారుడు పేరున నిర్వహించే గొల్లపూడి శ్రీనివాస్ అవార్డ్ ఫంక్షన్‌కి నేను వెళ్ళడం జరిగింది. తర్వాత మళ్ళీ నేను ఆయన్ని కలిసే అవకాశం దొరకలేదు. ఆరోగ్యంగా ఉండేవారు. ఇంతలో ఇలా అవుతుందని ఊహించలేదు. ఆయనకి నాకు చాలా అవినాభావ సంబంధం ఉంది. గురు శిష్యుల్లాంటి సంబంధం. నేను 1979లో ఐలవ్‌యూ అనే సినిమా చేసినప్పుడు, ఆ సినిమా ప్రొడ్యూసర్ భావన్నారాయణగారు నాకు గొల్లపూడి మారుతిరావుగారిని పరిచయం చేశారు.

అప్పటికే గొల్లపూడి మారుతిరావుగారు చాలా పెద్ద రచయిత, నాటక రచయిత, జర్నలిస్టుగా కూడా పనిచేశారు. సాహిత్య పరంగా కూడా ఎంతో పేరు ప్రఖ్యాతులున్న వ్యక్తి, విద్యాధికుడు. ఆయన దగ్గర డైలాగ్స్ నేర్చుకో అని నన్ను పంపించారు. ఆ రకంగా గొల్లపూడి మారుతిరావుగారు డైలాగులు ఎలా పలకాలో క్లాస్‌లు తీసుకున్నారు. ఈ విధంగా ఆయన నాకు గురువనే చెప్పగలను. ఆ సరదా పరిచయం మాకు స్నేహంగా మారింది. ఖాళీ ఉన్నప్పుడల్లా నేను టీ.నగర్‌లో వాళ్ళింటికి వెళ్తుండేవాడిని. ఆయన నాతో ఎన్నో సాహిత్య పరమైన విషయాలు చెప్పేవారు. తన గతం గురించి, గొప్ప గొప్ప కవులు, రచయితల గురించి చెప్తుంటే చాలా ఆసక్తికరంగా వింటుండేవాడిని.

నాకు కూడా సాహిత్యం పట్ల, గొప్ప రచయితల గురించి తెలుసుకునే అవకాశం ఆయన ద్వారానే కలిగింది. 1982లో కోడి రామకృష్ణగారు నాతో ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య సినిమా తీయాలనుకున్నప్పుడు ఆ కథలో ఈ పాత్రని గొల్లపూడి మారుతి రావుగారు వేస్తే బాగుంటుందని అనగానే నాకు కూడా అది మంచి చాయిస్ అనిపించింది. ఒకరకమైన శాడిజం భర్త, కామెడీగా ఉండే క్యారెక్టర్. ఆయన ఆ పాత్రలో ఒదిగిపోయి అద్భుతంగా నటించి అందరి మన్ననలు పొందారు. ఆ విధంగా నా సహ నటుడుగా ఆయన చేయడం అనేది మంచి అనుభూతి నాకు.

ఆ తర్వాత నుంచి ఆలయ శిఖరం , అభిలాష,



ఛాలెంజ్ లాంటి వరుసగా ఎన్నో సినిమాలు ఇద్దరం కలిసి నటించారు. మేం ఎప్పుడు కలుసుకున్నా గతాన్ని గుర్తు చేసుకుంటూ చాల ా ఆప్యాయంగా మాట్లాడేవారు.

అలాంటి గొప్ప బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహిత్యవేత్త, గొప్ప నటుడు, నాటక రచయిత అయిన గొల్లపూడి మారుతిరావుగారు దూరమవ్వడం అన్నది చాలా బాధాకరం. వారి కుటుంబానికే కాదు, యావత్తు సినీ ప్రపంచానికే తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని చిరంజీవి అన్నారు.

## "ఇన్ఫోసిస్"కు 28మంది ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో బి.బి.ఏ విభాగంలో చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న 28విద్యార్థులు ప్రముఖ మల్టీనేషనల్ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సత్తా చాటి కొలువులు సాధించారని కళాశాల డైరెక్టర్ డా.ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, మౌఖిక పరీక్షల ఆధారంగా ప్రతిభ కనబరిచిన 28మంది విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు ఇన్ఫోసిస్ కంపెనీ మానవవనరుల అధికారులు తెలిపారు.ఎంపికైన వారికి 2.4 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని,ఉపాధి స్థాయిగా "బిజినెస్ ప్రాసెసింగ్ సర్వీసెస్"గా ఇస్తున్నామని,ఉపాధి అవకాశాలను హైదరాబాద్ మరియు చెన్నై నగరాలలో కల్పిస్తున్నామని కంపెనీ ప్రతినిధులు వివరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డా.సుగుణరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, నిరంతరం వారికి మొదటి సంవత్సరం నుండి పాఠ్య అంశాలతో పాటు వ్యక్తిత్వ నిర్మాణం, కాంపిటేటివ్ తరహా విభాగాలలో ప్రత్యేక శిక్షణ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన బోధన ఇవ్వడం వల్లనే విద్యార్థులకు మంచి సంస్థలో కొలువులు సాధించడానికి కారణం అని అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి విజేతలైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేత డా.ఎన్.శేషారెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆస్థాశర్మ, డా.విశాలాక్షి తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## దేహదారుఢ్య, పవర్ లిఫ్టింగ్ పోటీలలో పతకాలు సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ ప్రధమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దేహధారుడ్య మరియు పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ - 2019 పోటీలో పతకాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ అంతర కళాశాలల దేహధారుడ్య మరియు పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ - 2019 పోటీలో అమలాపురంలోగల ఎస్.కె.బి.ఆర్. కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ ప్రధమ సంవత్సరం చదువుచున్న పి.ప్రవీన్ దేహధారుడ్య పోటీలలో 65 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించగా , వి. సందీప్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 74 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడెల్ సాధించారు. చక్కని ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన విద్యార్థులు నిర్వాహకుల చేతులమీదుగా పతకాలు అందుకున్నారు. ఈ సంధర్బంగా ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ ఎన్ .శేషా రెడ్డి , సెక్రటరీ ఎన్ .కృష్ణ దీపక్ రెడ్డి , ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఫిజికల్ డైరక్టర్ పి. శ్రీను, తల్లిదండ్రులు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో గురువారం ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హోమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోఛ్చారణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో పురోహితులు చెళ్ళపిళ్ళ.ప్రసాద్ శర్మ,కంచిభట్ల. వరదయ్య మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు,సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్ దేవస్థానం అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏయూతో అవుట్ సిస్టమ్స్ ఎంఓయూ

### ఏయూకు రూ కోటి విలువైన సాఫ్ట్‌వేర్ ఉచితంగా అందజేత

### పూర్వవిద్యార్థి సహకారంతో ఏర్పాటు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో అవుట్ సిస్టమ్స్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, హెడ్ ఫిట్టెడ్ సొల్యూషన్స్ సంస్థ సిఓఓ అమల్ రాజ్.పిలు ఒప్పందం చేసుకున్నారు. దీని వలన వర్సిటీకి అవుట్ సిస్టమ్స్‌కు చెందిన కోటి రూపాయలు విలువైన సాఫ్ట్‌వేర్ ఉచితంగా లభిస్తుందన్నారు. లో కోడ్ ప్లాట్‌ఫార్మ్‌పై విద్యార్థులు పనిచేయడానికి ఇవి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. అదే విధంగా విద్యార్థులు ఈ కోర్సును నేర్చుకున్న తరువాత రూ 200 డాలర్ల చెల్లించి సర్టిఫికేట్ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. దీనికి సైతం సంస్థ మినహాయింపు ఇచ్చిందన్నారు. టెస్టింగ్, సర్టిఫికేషన్ ఉచితంగా విద్యార్థులు పొందే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి తక్షణ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అత్యధిక డిమాండ్ ఉందన్నారు. ఏయూ విద్యార్థులు ఇవి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.



ఏయూలో 1997-2000 విద్యాసంవత్సరంలో ఇంజనరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంసీఏ చేసిన పూర్వ విద్యార్థి అమల్ రాజ్.పి సహకారంతో ఇది సాకారం అయ్యింది. ఈ సందర్భంగా అమల్ రాజ్‌ను వీసీ అభినందించారు. ఏయూ పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరుగుతున్న సమయంలో పూర్వవిద్యార్థి ఇటువంటి సహాయాన్ని, తోడ్పాటును ఏయూకు అందించడం ముదావహమన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకునిమ మరికొంత మంది ముందకు వచ్చే అవకాశం ఉందన్నారు.

## ఓం ఫౌండేషన్ ఇండియా వారి ఆద్వర్యంలో మండపంలో ఉచిత వైద్య శిబిరం

అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలం మండపం గ్రామంలో ఓం ఫౌండేషన్ ఇండియా వారి ఆద్వర్యంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి పర్వత.జానకీదేవీ ఆధీనంలో విదేశీ వైద్యులు మరియు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులచే ఉచిత మెడికల్ క్యాంపస్ ను గురువారం ప్రారంబించి సుమారు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మందపాటి.ఉదయ భాస్కర రాజు,బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు,షేక్ ఆషిక్,సంగాడి. శ్రీనివాసరావు,సుర్ల.శ్రీనివాస్,ఆవాల.ప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116/-

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి గుంటూరు జిల్లా కు చెందిన డి.ప్రవీణ్ కుమార్ రూ.1,00,116/- విరాళమును దేవస్థానం ఏసి రమేష్ బాబు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మార్చి 29వ తేదీన డి.సాయి కృష్ణ పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా ఏసి రమేష్ బాబు దాతలను అభినందించారు.

## ఘనంగా భరణికంలో హరిప్రియ జన్మదిన వేడుకులు

పరవాడ:పెదశెట్టిరామారావు, పెదిశెట్టి కనకమహలక్ష్మి ల పుత్రిక శ్రీశే హరిప్రియ జన్మదిన వేడుకులు పరవాడ మండలము భరణికము గ్రామంలో గురువారము అంగరంఘు వైభవంగా జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ సిఐ రఘువీర్ విష్ణు హజరైన్నారు. స్కాలర్ షిప్స్ అరుగురికి,అరోగ్యము బాగోలేని ఒక్కరినీ అర్థికపరంగా అదుకున్నారు. పదోతరగతి విద్యార్దులుకు అట్టలును దనసహయము చేసారు. అలాగే వంద చెలికోటులును సిఐ రఘువీర్ విష్ణు చేతులుమీదగా అందజేసారు. అనంతరము అయన మాట్లడుతూ ప్రతిసంవత్సరము హరిప్రియ చారిటబుల్ ట్రస్టు పేరుమీద పేదలుకు విద్యాదానము,స్కాలర్ షిప్ లు, దుప్పట్లు,విద్యార్దులుకు అట్టలును పంపిణీ చేయడము ఎంతో అబినందనీయమైన విషయమనీ తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొండా తాతారావు,మాజీ సర్పంచ్ దాట్ల గణేష్ రాజు, పెదిశెట్టి సత్యారావు, బొండా సన్నిదేముడు,రత్నాకర్ ,బొండాజగదీష్ ,శ్రీను తథితర్లు పోల్గోన్నారు.

# వర్సిటీ పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



- పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశానికి సిద్ధం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీఎం వై.ఎస్.జగన్
- విశిష్ట అతిథిగా టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం (వేవ్స్ 2019)కు ఏయూ సర్వాంగసుందరంగా సిద్ధమైంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ప్రధాన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమావేశం ఫౌండర్ అండ్ చైర్మన్ జిఎంఆర్ గ్రూప్స్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ హాజరవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి సుమారు గంట సమయం వర్సిటీలో ఉంటారని, పూర్వవిద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారన్నారు. ఉదయం 10 గంటల నుంచి విభాగాల వారీగా పూర్వవిద్యార్థుల సమావేశాలు జరుగుతాయన్నారు. ఉదయం 11.30 గంటల నుంచి కళాశాలల వారీగా పూర్వవిద్యార్థుల సమావేశాలు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ కేంద్రంలో ప్రధాన వేడుకలు జరుగుతాయన్నారు. ముందుగా సాంస్కృతి కార్యక్రమాలు, సామాజిక సందేశాన్ని అందించే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. వేదికపై పూర్వవిద్యార్థులు పలువురు తమ అనుభవాలను, సూచనలు, సలహాలు అందిస్తారన్నారు.

**సీట్లు రెట్టింపు చేశాం....**

వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్కువ మంది విద్యను అందుకునే దిశగా చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ ప్రతిపాదన స్వీకరించి ఎంపీ వి.విజయసాయి రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి మా విజ్ఞాపన తీసుకువెళ్లి వెంటనే అనుమతి తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టితో చేసిన నిర్ణయం నేడు వందలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పొందే అవకాశాన్ని కల్పించిందన్నారు.

**భవనాలకు శంకుస్థాపన....**

పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం (వేవ్స్ 2019)లో భాగంగా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు (జిఎంఆర్) రెండు వందల మంది విద్యార్థులకు ఉపయుక్తంగా హాస్టల్ భవనాన్ని నిర్మించి ఇస్తున్నారని, నగరానికి చెందిన లవ్ అండ్ కేర్ సంస్థ వందమంది విద్యార్థులకు ఉపయుక్తంగా రీడింగ్ రూమ్‌ను నిర్మించి ఇవ్వడానికి ముందుకువచ్చిందన్నారు. ఈ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఓపెన్ సిస్టమ్స్ సంస్థలో ఈ వేదికపై ఎంఓయూ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఏయూకు ఆ సంస్థ ఉచిత సాఫ్ట్‌వేర్‌ను అందించడం జరుగుతుందన్నారు. విశాఖ యువతకు ఉపాధిని అందించే నైపుణ్య శిక్షణను అందించడానికి కోల్‌కత్తాకు చెందిన హూన్ మేరిటైం ఇనిస్టిట్యూట్ ముందుకు వచ్చిందన్నారు.

వీరితో విశాఖకు చెందిన యువ తకు నైపుణ్య శిక్షణ అందించే కార్యక్రమం ఏయూ నుంచి శ్రీకారం చుడతామన్నారు. ఏయూను అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా నిలపాలని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన రెడ్డి కోరుకుంటున్నారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో ఏయూను భాగం చేయాలని ముఖ్యమంత్రిని కోరతామన్నారు.

Together for the future

వర్సిటీ అంతర్గత రహదారులు, నీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణను జీవీఎంసీ నిర్వహించే దిశగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరడం జరుగుతుందన్నారు.

కార్యక్రమానికి టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నానీ హాజరవుతారని ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ఏయూలో సీమెన్స్ ల్యాబ్, ఇంజనీరింగ్ కళాశాల, ఆర్ట్స్, సైన్స్ కళాశాలలు ఆయన సందర్శిస్తారన్నారు.

వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగే ఇంజనీరింగ్ మెదటి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయనను ఆహ్వానిస్తామన్నారు.

పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షులు ఆచార్య బీల సత్యనారాయణ మాట్లాడుతూ వర్సిటీ పేరు సుస్థితరం చేసే దిశగా పూర్వవిద్యార్థులు కృషిచేయాలని సూచించారు. వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లుగా పూర్వవిద్యార్థులు నిలుస్తారన్నారు.

కార్యక్రమంలో కార్యదర్శి బి.మోహన వెంకట రామ్, సంయుక్త కార్యదర్శి కుమార్ రాజ, మీడియా డీన్ పి.బాబి వర్ధన్, జిఎంఆర్ ప్రతినిధి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతాతానై నడిపిస్తున్న జిఎంఆర్ అధినేత



ఆంధ్ర రాష్ట్రంలోనే మొట్టమొదటి యూనివర్శిటీగా ప్రారంభమై 90 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన చదువులమ్మ ఒడి.. ఎందరో మహానుభావులు ఈ తల్లి ఒడినుండి బయటకు వచ్చి ప్రపంచ దేశాలలో పేరుప్రఖ్యాతులు సంపాదించి ఉన్నతులుగా నిలిచారు.

ఇటువంటి చదువులమ్మ రుణం తీర్చుకునేందుకు నాలుగు సంవత్సరాల క్రితం ఆంధ్ర యూనివర్శిటీ పూర్వ విద్యార్థి అయిన ఉత్తరాంధ్ర జిల్లాల ముద్దుబిడ్డ, జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జున రావు నేతృత్వంలో ఏయూ పూర్వవిద్యార్థుల సంఘాన్ని స్థాపించారు. ఈ సంఘానికి తనవంతు సహాయంగా జీఎంఆర్ కోటి రూపాయల విరాళంగా మొట్టమొదటి సారిగా అందజేశారు. ఈ సంఘానికి ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపకల్పన చేశారు. ఈ సంఘంలో ఇప్పటికే 16 వేల మంది పూర్వ విద్యార్థులు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.

*పూర్వ విద్యార్థుల సంఘం ప్రత్యేకమైన లో గోను రూపొందించి, సంఘం వార్షిక సమావేశానికి వేవ్స్ అని పేరుగా నామకరణం చేశారు.*

WAVES 2019
Andhra University Annual Alumni Meet

## ఘనంగా మార్గశిర లక్ష్మీ వారం అమ్మవారి పూజ



విశాఖపట్నం: మూడవ మార్గశిర లక్ష్మీ వారం భక్తజన సందోహం బురుజుపేటలోపేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రారంభించబడిన మార్గశిరమాసోత్సవములలో మూడవ లక్ష్మీవారం అగుటచే ప్రారంభంగా బుదవారం అర్ధరాత్రి గం..12.05 ని..లకు వేదమంత్రముల నడుము, నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి తెల్లవారితే లక్ష్మీవారం గం.. 12.05 ని..లకు మొదటి పూజలో ఉభయదాతలు మరియు ఆలయ ఉప కమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి పాల్గొన్నారు మరియు పూజ అనంతరము భక్తులకు అమ్మవారి దర్శనాలు కల్పించుట జరిగినది. భక్తులకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పరేషన్ వారి సహకారముతో మంచినీరు సరఫరా మరియు దేవస్థానం వారు మజ్జిగ ప్యాకేట్స్, దాత సహాయంతో బిస్కెట్టు ప్యాకెట్లు పంపిణీ - చేయుట జరిగినది. అన్నప్రసాద వితరణ భక్తులు సమర్పించిన విరాళంతో 5000 మందికి చేయుట జరిగినది మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా క్యూలైన్స్ నందు తాగునీరు పంపిణీ చేయుట జరిగినది. భక్తులు శ్రీ అమ్మవార్ని దర్శించుకొన్నందుకు మరియు ఆలయ వెనుక భాగం ద్వారా వృద్ధులు, దివ్యాంగులకు ఒక ఎంక్లేవ్ ఏర్పాటు చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో బి. రాంబాబు, ఉపకార్యనిర్వాహక ఇంజనీరు, కె.ఎస్.ఎన్.మూర్తి, సహాయ ఇంజనీరు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం రోడ్డుమీదుగా వెళ్లే ప్రత్యేక రైళ్లను ఆపాలి



న్యూఢిల్లీః గురువారం శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు దేశ రాజధాని న్యూ ఢిల్లీ నందు గౌరవ కేంద్ర రైల్వే శాఖా మంత్రి పియూష్ గోయల్‌ను కలసి క్రింది తెలిపిన ఆవశ్యకాంశాలను గూర్చి చర్చించి లేఖలు సమర్పించడం జరిగినది. శ్రీకాకుళం జిల్లా ప్రధాన రైల్వే నిలయం అయిన శ్రీకాకుళం రోడ్ రైల్వే నిలయం పైనుండి దేశంలో వివిధ ప్రాంతాలకు ఆగకుండా క్రింది తెలిపిన పలు రైలు బండ్లు పోతున్నాయి. వాటిని వీలున్నంత త్వరగా శ్రీకాకుళం రోడ్ రైల్వే నిలయం నందు నిలుపుదల చేసే చర్యలను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వివరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో వివిధ రైల్వే నిలయాలలో ఆయా ప్రాంతాల ప్రజల విన్నపాలు, అవసరాల మేర ఈ క్రింది రైళ్లు కూడా నిలుపుదల చేయవలసి ఉందని విన్నవించారు. ముఖ్యంగా హౌరా - యస్వంత్ పూర్ ట్రైన్ (12863/12864)ను ఇచ్ఛాపురం రైల్ నిలయం నందు నిలుపుదల చేయాలని ఆ ప్రాంత ప్రజలు ఎప్పటినుండో పోరాడుతున్నారని వివరించారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం ఇలవేల్పు అయిన వేంకటేశ్వరస్వామిని దర్శించుటకు ప్రతిరోజూ కొన్ని వందల మంది భక్తులు తిరుమలకు ప్రయాణమవుతారు దీకిగాను ఎప్పటినుండో విశాఖపట్టణం నుండి నడిచే తిరుమల ఎక్స్ ప్రెష్ (17487/17488) ను శ్రీకాకుళం నుండి నడపాలని కోరుకుంటున్నారు.

దీనిపై తక్షణం స్పందించి తిరుమల ఎక్స్ ప్రెస్‌ను శ్రీకాకుళం రోడ్డు రైల్వే నిలయం నుండి నిడిపే విదంగా చెర్యలు చేపట్టాలని కోరారు. ఉత్తరాంధ్రా ప్రజలు వారి సంస్కృతి లో భాగంగా కాశీకి వెళ్లి వారణాసిలోని శ్రీ విశ్వనాధ స్వామిని దర్శించడం, అక్కడి పవిత్ర గంగానదిలో తర్పణాలు వదలి పితృ కర్మలు చేయడం ఆచారంగా వస్తున్నదని కావున ఈ ప్రాంత ప్రజలు నేరుగా వారణాసికి పోయే ట్రైన్స్ లేక చాలా అవస్థలు పడుచున్నారని దీనికిగాను విశాఖపట్టణం నుండి వారణాసికి నేరుగా నడిచే ఒక ట్రైన్ ను అందుబాటులోకి తెచ్చి ఇక్కడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని విన్నవించారు.

పైన తెలిపిన అంశాల పట్ల మంత్రి తగిన అవగాహనకు వచ్చి తమ అధికారులతో చర్చించి ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రయత్నిస్తామని తెలియజేశారని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 14వ తేదీన సింహగిరిపై పరంపర ఆధ్వర్యంలో యోగా ఇన్ డాన్స్




సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నారసింహస్వామి వారి ఆలయం రాజగోపుం ఎదురుగా పరంపర సమర్పణలో రుద్రాక్ష ఫౌండేషన్ వారు యోగా ఇన్ డాన్స్ అనే ఒడిస్సీ నృత్య దర్శకులు శ్రీ గురు బిచిత్రానంద వారిచే గుడి సంబరాలు కార్యక్రమంలో భాగంగా 14వ తేదీన శనివారం సాయంత్రం 6:15 గంలకు సుమారు 13 మంది కళాకారులతో ప్రదర్శించనున్నట్టు సింహాచలం శ్రీ సూర్య కళ్యాణ మంటపం లో జరిగిన మీడియా సమావేశంలో ఫౌండర్ డాక్టర్ శ్రీ నగి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంస్థ మన సంస్క ృతి సాంప్రదాయాలు మన తరువాతి తరం వారికి పరం పరం గా అందించే దిగా పరంపర అంటే వారసత్వం అని అర్థం కనుక పరంపర అనే పేరుతో స్వచ్ఛంధ సంస్థ 2015 లో ఏర్పాటు చేశామని దీని ద్వారా ఇప్పటి వరకూ తెలంగాణ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ లో గుడిసంబరాలు అనే కార్యక్రమంతో ఈ ప్రదర్శనలు చేపడుతున్నామని మన సంస్క ృతి సాంప్రదాయాలు ఆలయాల నుంచే పుడతాయని అందుకే ఆలయాల్లో ఈ ప్రదర్శనలు చేపడుతున్నామని గత నెలలో శ్రీ శైలం శ్రీ కాళహస్తి ఆలయాల్లో ప్రదర్శనలు ఇచ్చామని కనుక మన సంస్క ృతి సాంప్రదాయాలు కాపాడే ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు

ఈ కార్యక్రమంలో శశికళ గీతం చైర్మన్ భరత్, టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, 72వ వార్డ్ అధ్యక్షుడు పిసిని వరహా నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

## మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి సీఎం జగన్



### మంత్రి అవంతి శ్రీనివాస్

అమరావతి: ప్రతిపక్ష నేత చంద్రబాబుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చాలా తేడా ఉందని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు.

గురువారం అసెంబ్లీ లాబీల్లో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఉన్నది ఉన్నట్లు చెప్పే మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి వైఎస్ జగన్ అని, ఒకో మనిషి దగ్గర ఒకో మాట చెప్పే నీచమైన వ్యక్తిత్వం చంద్రబాబుదని విమర్శించారు. హోదా కోసం చిత్తశుద్ధితో నిజాయితీగా పోరాటం చేసిన వ్యక్తి వైఎస్ జగన్ అని, హోదా కోసం రాజీనామా చేస్తామంటే అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు.

## ఉల్లి పేరుతో లొల్లి చేస్తున్నారు

అమరావతిః మహిళా బిల్లుపై సభలో చర్చ జరుగుతుంటే ఉల్లి పేరుతో ప్రతిపక్ష నేత చంద్రబాబు లొల్లి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ధ్వజమెత్తారు. సభా సమయాన్ని వృథా చేసి.. సభను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సినిమా డైలాగ్స్‌తో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు తీరు గురువింద గింజ సామెతను గుర్తు చేస్తోందన్నారు. సీఎం జగన్ చేస్తోన్న ప్రజారంజక పాలనతో.. ఉనికిని కోల్పోతున్నామన్న భయం చంద్రబాబులో స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com